Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

V A S BHASKAR
+91 9063233197
yas.bhaskar@yahoo.co.in
EPF
ESIC
LABOUR OFFICE
PSARA LICENCES
CLIENT AUDITS
SECURITY SERVICES
PAYROLL
SRIVASTASA ASSOCIATES

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 276 విశాఖపట్నం, 21 ఆగస్టు 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష



సీఎం చంద్రబాబు నేడు పంచాయతీరాజ్- గ్రామీణాభివృద్ధి శాఖపై సమీక్ష నిర్వహించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన ఈ సమీక్ష సమావేశానికి డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

గ్రామ పంచాయతీలకు స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల వ్యయం పెంపుపై నిర్ణయం తీసుకున్నారు. వేడుకల వ్యయాన్ని రూ.10 వేల నుంచి 25 వేలకు పెంచినట్టు సమీక్షలో వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం నిర్వహణకు ప్రత్యేక మొబైల్ యాప్ తీసుకువచ్చారు. మొబైల్ యాప్ రూపొందించి, గ్రామీణ పారిశుధ్యాన్ని పర్యవేక్షిస్తున్నట్టు గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు కంటే ఎక్కువ పిల్లలు ఉంటే పోటీకి అనర్హత నిబంధన ఎత్తివేయాలని నిర్ణయించారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు వెల్లడించారు. దీనిపై కేబినెట్ లో చట్ట సవరణ బిల్లు కూడా ఆమోదించినట్టు తెలిపారు. స్థానిక సంస్థల ప్రతినిధులకు గౌరవ వేతనం పెంపు అంశం కూడా నేటి సమీక్ష సమావేశంలో చర్చకు వచ్చింది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను పంచాయతీరాజ్ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించింది.

ఇక, ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలు

(మిగతా 2లో)

## ఆసుపత్రుల్లో విజిటర్ల సంఖ్యపై పరిమితి విధించండి



### వైద్యుల భద్రతపై సుప్రీం కీలక సూచనలు

దిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటన కేసును సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది భద్రత విషయమై ఆసుపత్రులు తీసుకోవాల్సిన చర్యలను ప్రతిపాదించింది. అలాగే నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులు తిరిగి విధుల్లోకి రావాలని ఈ సందర్భంగా కోరింది. ఘటన జరిగిన ఆర్‌జీ కార్ ఆసుపత్రి వద్ద సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలతో భద్రత కల్పించాలని ఆదేశించింది.

ఆసుపత్రుల్లో అత్యవసర సేవలు అందించే గదుల వద్ద అదనపు భద్రతా ఏర్పాటు చేయాలి.

ఆసుపత్రుల్లోకి ప్రమాదరక వస్తువులు రాకుండా బ్యాగేజీ స్క్రీనింగ్ చేయాలి.

పేషంట్లు కాకుండా.. లోపలికి వచ్చే విజిటర్స్ సంఖ్యపై పరిమితి ఉండాలి.

రద్దీని నిర్వహించడానికి సెక్యూరిటీ ఏర్పాటు చేయాలి.

వైద్యులు, నర్సులకు రెస్ట్ రూమ్‌ల వసతి కల్పించాలి. అక్కడ బయోమెట్రిక్, ఫేషియల్ రికగ్నిషన్ ఏర్పాట్లు ఉండాలి.

ఆసుపత్రి ప్రాంగణంలోని అన్ని ప్రాంతాల్లో సరిపడా వెలుతురు ఉండాలి. అలాగే సీసీ కెమెరాలను అమర్చాలి.

రాత్రి పది నుంచి

(మిగతా 2లో)

## విశాఖఉక్కు కర్మాగారం లో రెండు రోజుల జాతీయ హిందీ సెమినార్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): "తాజా హిందీ పార్లమెంటరీ కమిటీ ప్రశ్నాపత్రం మరియు త్రైమాసిక ప్రగతి నివేదిక" అన్న అంశం పై రెండు రోజుల జాతీయ హిందీ సెమినార్ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యొక్క కార్పొరేట్ సంస్థ అయిన ఆర్ఐఎన్ఎల్‌లో టౌన్ అధికారిక భాషా అమలు కమిటీ (అండర్‌టేకింగ్-టోలిక్), విశాఖపట్నం ఆధ్వర్యంలో హెచ్‌పీసీఎల్‌తో కలిసి ఈరోజు ప్రారంభమైంది.

విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి చెందిన హెచ్ఆర్‌డి-నాగార్జున సెంటర్‌లో 2 రోజుల జాతీయ హిందీ సెమినార్‌ను ఈరోజు ఆర్ఐఎన్ఎల్, విశాఖఉక్కు కర్మాగారం డైరెక్టర్ (పర్సనల్) డాక్టర్ సురేష్ చంద్ర పాండే ప్రారంభించారు.

ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సురేష్ చంద్ర పాండే, డైరెక్టర్ (పర్సనల్), ఆర్ఐఎన్ఎల్ మాట్లాడుతూ హిందీని సమర్థవంతంగా అమలు చేయడంలో ఆర్ఐఎన్ఎల్ ఎల్లప్పుడూ ముందుంటుందని మరియు స్థానిక టోలిక్ సభ్య కార్యాలయాల మద్దతుతో అనేక కార్యక్రమాలను చేపట్టిందని శ్రీ పాండే అన్నారు. డాక్టర్ సురేశ్ చంద్ర పాండే ఆర్ఐఎన్ఎల్ మరియు ద్వారా సంయుక్తంగా నిర్వహించబడుతున్న ఉపయోగకరమైన కార్యక్రమాలపై మాట్లాడారు. ఇటువంటి కార్యక్రమాలకు ఆర్ఐఎన్ఎల్ మేనేజ్‌మెంట్ ద్వారా పూర్తి మద్దతుఎప్పుడూ ఉంటుందని డాకర్

(మిగతా 2లో)

## ఆస్కీ డైరెక్టర్ జనరల్ గా బాధ్యతలు స్వీకరించిన నిమ్మగడ్డ రమేశ్ కుమార్



అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి) డైరెక్టర్ జనరల్ గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల మాజీ కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ సోమాజిగూడలో ఉన్న బెల్లవిస్టా క్యాంపస్ లో ఆయన బాధ్యతలు చేపట్టారు.

నిమ్మగడ్డ రమేశ్ కుమార్ 1982 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ, ఏపీ గవర్నర్ కు ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు. ఆ తర్వాత ప్రత్యేక కార్యదర్శిగా పని చేశారు. ఆ తర్వాత ఏపీ ఎన్నికల ప్రధానాధికారిగా బాధ్యతలు నిర్వర్తించారు. టీటీడీ ఈవోగా కూడా ఆయన పని

(మిగతా 2లో)

## కవిత సహనానికి పరీక్ష..

ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ విచారణ మరోమారు వాయిదా పడింది. ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ విచారణ ఈనెల 27వ తేదీకి వాయిదా వేస్తున్నట్టు సుప్రీం కోర్టు ప్రకటించింది. బెయిల్ కోసం ఎమ్మెల్సీ కవిత ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆమెకు నిరాశే ఎదురవుతుంది. కవిత బెయిల్ కోసం సుదీర్ఘ నిరీక్షణ చేయాల్సి వస్తోంది.

ఈరోజు జస్టిస్ కె వి విశ్వనాథన్, జస్టిస్ గవాయ్ తో కూడిన ధర్మాసనం కవిత బెయిల్ పిటిషన్ పై విచారణ చేపట్టింది. అయితే ఇప్పటికే కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్ పైన ఈడి కౌంటర్ దాఖలు చేయాలని సుప్రీం ధర్మాసనం ఆదేశించిన విషయం తెలిసిందే. కానీ కవిత బెయిల్ పిటిషన్ పైన ఈడి కౌంటర్ దాఖలు చేయకపోవడంతో ధర్మాసనం తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది.



కౌంటర్ దాఖలు ఆలస్యం దేనికని ప్రశ్నించిన ధర్మాసనం

ఈనెల 27వ తేదీ నాటికి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు కవిత తరపు న్యాయవాది ఆగస్టు 23వ తేదీలోపు రిజాయిండర్ దాఖలు చేయాలని సూచన చేసింది. హైకోర్టులో కేసు డైరీ ఉండగా కౌంటర్ దాఖలు చేయడానికి ఆలస్యం ఎందుకు జరుగుతుందని ఈడిని కోర్టు ప్రశ్నించింది.

**కవిత తరపున వాదనలు వినిపించిన ముకుల్ రోహత్గీ**

ఇక కవిత తరపు న్యాయవాది ముకుల్ రోహిత్గీ తన వాదనలు వినిపిస్తూ కవిత బెయిల్ పొందేందుకు అన్ని విధాలుగా అర్హత ఉన్న మహిళ అని పేర్కొన్నారు. ఇదే కేసులో సహనిందితులుగా ఉన్న మనీష్ సిసోడియా, అరవింద్ కేజ్రీవాల్ కి బెయిల్ మంజూరు చేశారని, కవితకు కూడా బెయిల్ ఇవ్వాలని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు.

**ఆగస్టు 27వ తేదీకి కవిత బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా**

అంతేకాదు ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసు విచారణ పూర్తయిందని ఈ కేసులో చార్జిషీట్ కూడా ఫైల్ చేసిన కారణంగా బెయిల్ మంజూరు చేయాలని ముకుల్ రోహిత్గీ తన వాదనలు వినిపించారు. ఇక ఇరు వర్గాల వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం ఈడీ కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ ఈనెల 27వ తేదీకి కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్ పై విచారణను వాయిదా వేసింది.

## ఐఎస్ఓ సర్టిఫికేషన్‌పై అధికారులతో సమీక్ష




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఐఎస్ఓ మేనేజ్మెంట్ రివ్యూ మీటింగ్ మంగళవారం ఉదయం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో నిర్వహించారు. ఈ నెలాఖరుకు ఐఎస్ఓ సర్టిఫికేషన్కు సంబంధించిన పర్యవేక్షణ బృందం ఏయూను సందర్శించనుంది. ఇప్పటికే ఏయూలో దీనికి సంబంధించిన ఇంటర్నల్ ఆడిట్ను సమర్థవంతంగా పూర్తిచేశారు. రీ సర్టిఫికేషన్కు అవసరమైన ప్రక్రియ,తదితర అంశాలపై విభాగాధిపతులు, బిఓఎస్ చైర్మన్లు, విభాగ ఆచార్యులతో వీసీ ఆచార్య జి. శశిభూషణ రావు ప్రత్యేకంగా సమావేశమై వారికి దిశానిర్దేశం చేశారు.

తరగతులు సక్రమంగా నిర్వహించాలని, ఫ్యాకల్టీ పూర్తిస్తాయిలో అందుబాటులో ఉండాలని సూచించారు. ఇటీవల విడుదల చేసిన

(మిగతా 2లో)

## వుడా పార్కును సందర్శించిన విశ్వనాథన్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మంగళవారం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా వీఎంఆర్‌డీఏ మెట్రోపాలిటన్ కమీషనర్ కె.ఎస్. విశ్వనాథన్, ఐఏఎస్., వీఎంఆర్‌డీఏ (వుడా) పార్కు ను సందర్శించి ఫేస్ -2 లో ఉన్న స్కేటింగ్ రింక్ చుట్టు తుప్పు పట్టిన హాండ్ రైలింగ్స్ ను తక్షణమే మార్చేవిధంగా చర్యలు తీసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, గ్యాప్స్ ఉన్న చోట పచ్చదనం పెంపొందించాలని, బీచ్ సైడ్ ఉన్న కాంపౌండ్ వాల్ మీద ఉన్న తుప్పు పట్టిన గ్రిల్స్ స్థానే ఇటుక గోడ నిర్మించాలని, ఫేస్ -1 పిల్లల ఆటల


(మిగతా 2లో)

## లోకోమోటివ్‌లలో ఏ1 సీసీటీవీ కెమెరాలు.. రైల్వే బోర్డు ఛైర్‌పర్సన్ వెల్లడి



ప్రయాగ్‌రాజ్: దేశంలో పెరుగుతోన్న రైలు ప్రమాదాలను నియంత్రించేందుకు రైల్వే బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని లోకోమోటివ్‌లు (రైలు ఇంజిన్‌లు), ఇతర ముఖ్యమైన ప్రదేశాల్లో ఏఐ టెక్నాలజీతో కూడిన సీసీటీవీ కెమెరాలను అమర్చనున్నట్లు రైల్వే బోర్డు ఛైర్‌పర్సన్, సీఈవో జయవర్మ సిన్హా వెల్లడించారు. ఏవైనా అసాధారణ పరిస్థితులను గుర్తించడంలో

(మిగతా 2లో)





(మొదటి పేజీ తరువాయిలు)

## పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబుకు వివరించారు. 13,326 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు.

## ఆసుపత్రుల్లో విజిటర్ల సంఖ్యపై పరిమితి విధించండి

తెల్లవారుజామున ఆరు గంటల మధ్యలో రవాణా సదుపాయం కల్పించాలి.

బాధ, సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనేందుకు వర్క్‌షాపులను నిర్వహించాలి.

భద్రతా ఏర్పాట్లకు సంబంధించి ప్రతి మూడునెలలకోసారి ఆడిట్ చేపట్టాలి.

POSH Act (మహిళా ఉద్యోగులందరికీ సురక్షితమైన పనివాతావరణాన్ని కల్పించడం) వైద్య సంస్థలకు వర్తిస్తుంది కాబట్టి.. అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలి.

వైద్యనిపుణలకు అత్యవసర పరిస్థితుల కోసం హెల్ప్‌లైన్ నంబర్స్ అందుబాటులో ఉంచాలి.

"మహిళలు ఉద్యోగాలకు వెళ్లే పరిస్థితి లేకపోతే.. పనిచేసే ప్రదేశంలో భద్రత లేకపోతే వారికి మనం సమానత్వాన్ని నిరాకరిస్తున్నట్లే. ఈ రోజుల్లో చాలామంది యువ డాక్టర్లు 36 గంటలు ఏకధాటిగా పనిచేస్తున్నారు. వారికి పని ప్రదేశంలో భద్రత కల్పించడం కోసం ఓ జాతీయ ప్రొటోకాల్‌ను రూపొందించడం అత్యవసరం" అని విచారణ సందర్భంగా వ్యాఖ్యానించిన సుప్రీంకోర్టు.. టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. వైద్యుల భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై మూడు వారాల్లోగా మధ్యంతర నివేదిక ఇవ్వాలని ధర్మాసనం ఈ కమిటీని సూచించింది. అలాగే రెండు నెలల్లోగా తుది నివేదిక సమర్పించాలని వెల్లడించింది.

## విశాఖఉక్కు కర్మాగారం లో రెండు రోజుల జాతీయ హిందీ సెమినార్

ఎస్ సి పాండే అన్నారు. ఈ సెమినార్‌కు ఆర్ఐఎన్ఎల్ మరియు హెచ్‌పీసీఎల్ బాగా మద్దతునిచ్చాయి.

ప్రత్యేక అతిథిగా హాజరయిన శ్రీ ధర్మవీర్, జిఎం (ప్రాజెక్ట్), హెచ్‌పీసీఎల్ మరియు ఇటువంటి ఉపయోగకరమైన కార్యక్రమాలను నిర్వహించడంలో ఆర్ఐఎన్ఎల్ యొక్క ప్రయత్నాలను అభినందించారు. ఇంకా, ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడంలో హెచ్‌పిసిఎల్ కూడా ఎల్లవేళలా మద్దతునిస్తుందని ఆయన తెలిపారు.

టోలిక్ సభ్య కార్యాలయాల నుండి ప్రతినిధులు అలాగే ఉక్కు మంత్రిత్వ శాఖ క్రింద ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలైన ఆర్ఐఎన్ఎల్, సెయిల్, మొయిల్, KIOCL, MSTC మరియు ఇతర CPSUలు, బ్యాంకులు, ఫిషరీ సర్వే ఆఫ్ ఇండియా వంటి వివిధ సంస్థల నుండి హిందీ అధికారులు ఈ సెమినార్‌లో పాల్గొంటున్నారు.

ఈనాటి సభకు వచ్చిన ప్రముఖులకు ఆర్ఐఎన్ఎల్ జిఎం (రాజ్‌భాష & హాస్పిటాలిటీ) డాక్టర్ లాలన్ కుమార్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని ఆర్ఐఎన్ఎల్ ఏజీఎం (రాజ్‌భాషా) డాక్టర్ టి హైమవతి సమన్వయం చేశారు. హెచ్‌పీసీఎల్ హిందీ నోడల్ ఆఫీసర్ జేవీవీఆర్ సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆస్కీ డైరెక్టర్ జనరల్ గా బాధ్యతలు స్వీకరించిన నిమ్మగడ్డ రమేశ్ కుమార్

చేశారు. ఆస్కి కోర్ట్ ఆఫ్ గవర్నర్స్ సభ్యుడిగా కొనసాగిన నిమ్మగడ్డ తాజాగా అదే సంస్థ డైరెక్టర్ జనరల్ గా బాధ్యతలు స్వీకరించారు.

## ఐఎస్ఓ సర్టిఫికేషన్‌పై అధికారులతో సమీక్ష

ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్లో మెరుగైన ర్యాంకులను సాధించడం జరిగిందని ఆచార్యులకు వివరించారు. పెర్సప్షన్ విభాగంలో ఏయూ కాస్త వెనుకబడిందని, దీనిని మరింత పెంపొందించే దిశగా కృషిచేయాలని సూచించారు.

అనంతరం ఐక్యూఏసి సమన్వయకర్త ఆచార్య జి.గిరిజా శంకర్ ప్రసంగించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వుడా పార్కును సందర్శించిన విశ్వనాథన్

ప్రాంగణంలో ఉన్న పాడైపోయిన ఈపీడీఎం రబ్బర్ ఫ్లోరింగ్ టైల్స్ ను సాధ్యమైనంత త్వరగా మార్చాలని అధికారులను ఆదేశించారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, ఎస్ఈ బలరామరాజు, కార్యనిర్వహక ఇంజినీర్లు ఎస్.వి.ఎస్.ఎన్ రాజు, రామరాజు, రేంజ్ ఆఫీసర్లు శ్యామల, శివానీ, ఉపకార్యనిర్వాహక ఇంజనీర్ సుధీర్, మురళీకృష్ణ, సహాయ ఇంజనీర్ హసీనా బేగం, సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోకోమోటీవ్‌లలో ఏ1 సీసీటీవీ కెమెరాలు.. రైల్వే బోర్డు ఛైర్‌పర్సన్ వెల్లడి

ఈ కెమెరాలు ఉపకరిస్తాయని ఆమె పేర్కొన్నారు. కుంభమేళాకు రైల్వేశాఖ సన్నద్ధతపై పలు రైల్వే డివిజన్ల జనరల్ మేనేజర్లతో ఆమె సమీక్షించారు.

ఈ సందర్భంగా రైల్వే ట్రాక్ భద్రతపై జయవర్మ సిన్హా మాట్లాడారు. కుంభమేళా సమయంలో సంఘ విద్రోహశక్తులు ట్రాక్‌లను ధ్వంసం చేయకుండా చూసేందుకు భద్రతా ఏజెన్సీలు ట్రాక్‌లను నిరంతరం పర్యవేక్షిస్తాయని తెలిపారు. రాబోయే కుంభమేళా కోసం సన్నాహాలను సమీక్షించిన ఆమె.. 2019లో కుంభమేళాకు దాదాపు 530 ప్రత్యేక రైళ్లను నడిపినట్లు తెలిపారు. 2025లో జరగనున్న ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు దాదాపు 900 ప్రత్యేక రైళ్లు నడిపే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. ఈ కుంభమేళాకు 30 కోట్ల మంది యాత్రికులు వస్తారని అంచనా వేస్తున్నామని, అత్యవసర పరిస్థితుల్లో రద్దీని నియంత్రించేందుకు అవసరమైన ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. ప్రయాగ్‌రాజ్ జంక్షన్‌ను అమృత్ భారత్ స్టేషన్‌గా ఎంపిక చేసిన విషయాన్ని ప్రస్తావించిన ఆమె.. కుంభమేళాకు ముందే ఈ భవనం ఒకవైపు పూర్తవుతుందన్నారు. వచ్చే ఏడాది నుంచి రెండేళ్లలో మొత్తం స్టేషన్ సిద్ధమైపోతుందని తెలిపారు.

# ప్రజల్లో అవగాహనతో వ్యాధులు దూరం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** దోమల వ్యాప్తిని అరికట్టడానికి పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె విజయ పార్వతి అన్నారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా మలేరియా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సర్ రోనాల్డ్ రాస్ చిత్ర పటానికి డిఎంహెచ్ఓ, వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ పార్వతి మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా మొదలగు వ్యాదులు, అవి సోకడం వల్ల కలిగే అనర్థాలు పై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని, ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత, డ్రైడే పాటించాలని తద్వారా ఇలాంటి వ్యాదులకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించడం, వివిధ శాఖల సమన్వయంతో నివారణ చర్యలు తరచుగా చేపట్టాలన్నారు. ఆరోగ్య విద్య, కళాజాత, గోడ పత్రికలు, కర పత్రికలు ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించి, ప్రజల భాగస్వామ్యం ద్వారా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నుండి రక్షణ కల్పించి ఆరోగ్యకరమైన సమాజం లక్ష్యంగా పనిచేయాలని కోరారు.డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. జగన్మోహన్ రావు మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా దృష్టి సారించాలని, దోమల నియంత్రణ చర్యలు పకడ్బందీగా చేపట్టి వారి ఆరోగ్య శ్రేయస్సు పై దృష్టి సారించాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్ కె ప్రోగ్రాం అధికారి రఘుకుమార్, నోడల్ అధికారి ఎం. వినోద్, విబిడి కన్సల్టెంట్ రామచంద్ర, డెమోలు యోగీశ్వరరెడ్డి, సన్యాసిరావు, మలేరియా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నియామక పత్రాలు అందించిన జిల్లా కలెక్టర్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జాబ్ మేళా మంగళవారం జరిగింది. నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా చేపట్టిన జాబ్ మేళా కార్యక్రమంలో అవంతి ఫ్రోజెన్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, రిక్ టెక్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలు హాజరయ్యాయి. ఈ జాబ్ మేళాలో 62 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 29 మంది అవంతి ఫ్రోజెన్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు ఎంపిక కాగా, 18 మంది రిక్ టెక్ ప్రైవేటు లిమిటెడ్ కు ఎంపిక అయ్యారు. అవంతి ఫ్రోజెన్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలను కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత స్థాయికి చేరాలనే అకుంఠిత దీక్షతో పని చేయాలన్నారు. ఒక నిర్దిష్ట లక్ష్యం, ఆశయంతో జీవితానికి సోపానాలు వేయాలని సూచించారు. పనిలో పట్టు సాధించాలని తద్వారా సంబంధిత పనిలో అద్భుతాలు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు. సాయి కుమార్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు.

# బాడీ బిల్డర్ ఠాగూర్ ను సత్కరించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని స్థానిక ఏ.ఎం.సీ కాలనీ కి చెందిన వాసుపల్లి ఠాగూర్ ఇటీవల హైదరాబాద్ సిటీ శంషాబాద్ లో జరిగిన బాడీ బిల్డింగ్ పోటీల్లో జూనియర్ కేటగిరి విభాగంలో మొదటి బహుమతి స్వర్ణ పతకం సాధించిన సందర్భంగా స్థానిక రింగరోడ్డు జనసేన పార్టీ కార్యాలయంలో అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, బీసీ సాధికార రాష్ట్ర కన్వీనర్ మళ్ళ సురేంద్ర

సమక్షంలో వాసుపల్లి ఠాగూర్ ని సత్కరించి అభినందనలు తెలియజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల మాట్లాడుతూ బాడీ బిల్డింగ్ కాంపిటీషన్స్ ముందు ముందు ఎన్నో విజయాలు సాధించి అనకాపల్లికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని, ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో కర్రి బాబి, ఎస్. భానుచందర్ (అఖి), షేక్ రియాజ్, కోచ్ ఉప్పులి శివసాయి, రంజిత్, వాసుపల్లి తేజ, గోపి, రసూల్, ప్రసాద్, విజయ్, పుష్పరాజ్, మరియు ఏఎంసి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేదోడికి పట్టెడు అన్నం పెట్టే అన్న క్యాంటీన్ పథకం ప్రారంభించిన సిఎం చంద్రబాబు



దివంగత నందమూరి తారక రామారావు స్మారకంగా 2014 లో అప్పటి చంద్రబాబు నేతృత్వం లోని తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ పథకం.

పేదోడికి కూడు, గూడు, గుడ్డ అందచేయాలన్న టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత ముఖ్య మంత్రి అన్న ఎన్టిఆర్ సంకల్పం చారిత్రాత్మకం.

అప్పట్లో ఎన్ టి ఆర్ ప్రవేశ పెట్టిన కిలో రెండు రూపాయలు బియ్యం, జనత వస్త్రాలు, కాలనీ ఇళ్ల వంటి సంక్షేమ పథకాలు నేటికీ సంక్షేమ పథకాలకు స్ఫూర్తి నిచ్చేవి అనటం అతిశయోక్తి కాదు!

ఆ విధంగా సంక్షేమ పథకాల ఆద్యుడు దివంగత ఎన్ టి ఆర్ పేరిట ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ పథకం ను గత వైసిపి ప్రభుత్వం విస్మరించింది.

2019 నుండి 24వరకు దివంగత మహా నేత వైఎస్సార్ పేరిట ఆ పథకం కొనసాగించి ఉంటే బాగుండేదనేది వైసిపి లోని అధిక సంఖ్యాకుల అభిప్రాయం.

ఎందుకంటే మాజీ సి ఏం జగన్ మానస పుత్రిక అమ్మ ఒడి పథకం పేరు మార్చి తల్లికి వందనం పేరిట అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఆ దిశగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వం.

ఎవ్వరు చేసినా మంచిని తీసుకోవటం, చెడును వదిలి వేయటం విజ్ఞత.

ఉదాహరణకు మాజీ ముఖ్య మంత్రి దివంగత మహానేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్, 108, ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాలు ఏ ప్రభుత్వం, ఎవ్వరు ముఖ్య మంత్రి అయినా అమలు చేసే సంక్షేమ పథకాలు.

ఇదిలా ఉంటే కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ పథకం ను పునః ప్రారంభించిన సి ఏం చంద్రబాబు.

ఘనమైన ఆశయం తో మళ్ళీ జనం ముందుకు వచ్చిన ఈ ప్రతిష్టాత్మక పథకం ప్రస్తుతం అమలు విషయం లో కొన్ని నిభందనలు విధిస్తే బాగుంటుంది అనేది విశ్లేషకుల అభిప్రాయం.

కారణం ఆర్థిక స్తోమత కలిగిన కొందరు అన్న క్యాంటీన్ లో టిఫిన్, భోజనం చేస్తుండటం తో నిరు పేదలు పట్టెడు అన్నం కోసం వచ్చి వెను తిరిగి పోతున్న దుస్థితి.

అన్న క్యాంటీన్ లో పేదలకు పట్టెడు అన్నం లభించేందుకు స్తోమత కలిగిన ప్రతి ఒక్కరూ మానవత్వం తో ఆలోసించి సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆ లెక్కన ప్రభుత్వం ఇస్తున్న రూ 5కు టిఫిన్, రూ.5 కు భోజనం పూర్తి నిరు పేదలు అయిన బిక్షాటకులు, ఒంటరి మహిళలు, ఒంటరి పురుషులు (ఆర్థికంగా నిరు పేదలు), సైకిల్, తోపుడు బండ్లపై ఫ్రూట్స్ అమ్ముకుని పొట్ట కూటి కోసం నానా ఇబ్బందులు పడే వారు వివిధ పనులు నిమిత్తం తిరువూరు వచ్చే పేదలకు పట్టెడు అన్నం దొరకాలి. అపుడే అన్న క్యాంటిన్ పథకం లక్ష్యం నెరవేరుతుంది.

| | |
|---|---|
| బుధవారం 21 -08-2024 | |
| క్రోధి నామ సంవత్సరము | |
| దక్షిణాయణం, వర్షరుతువు | |
| శ్రావణ మాసం | |
| తిథి | : బ. విదియ రా. 08.17 |
| నక్షత్రం | : శతభిషం ఉ. 06.38 |
| వర్జ్యం | : ప. 03.51 ల 05.21 |

## మధురగీతమే పాడదా..!

వి.రామకృష్ణ జయంతి..

20.08.1947, విజయనగరం

ఎలిశెట్టి సురేష్ కుమార్, 9948546286



ఘంటసాల గళంలో ఇబ్బంది మొదలైన వేళ.. తెలుగు సినిమా పాటకి తగ్గిపోతే కళ..అదెలా.. బాలు ఉన్నాడు అనుకుంటే చాలా.. మరో గొంతు ఏది.. అదే ఆది...అదే ఉగాది.. వయసే ఒక పూల తోట.. వలపే ఒక పూలబాట.. ఆ తోటలో ఆ బాటలో పాడాలి తీయని పాట... పాడాలి తీయని పాట.. అక్కినేనికి ఘంటసాల స్వరమే సర్వస్వం..

నా హృదయపు కోవెలలో నా బంగరు లోగిలిలో.. బాలు ఎంత కమ్మగా పాడినా నప్పని గళం..ఒప్పని జనం.. అక్కినేని అభినయానికి రామకృష్ణ గొంతు చిత్రంగా విచిత్రబంధం అయింది..!

చిక్కావు చేతిలో చిలకమ్మా అంటూ చిలిపిగా శ్రీకారం చుట్టినా.. రామకృష్ణ గళం.. భక్తతుకారామునీ చేరింది.. చక్రధారినీ ఆకట్టుకుంది.. బ్రహ్మం గారి పాటలనూ మూటలు కట్టి అందించింది.. ఏల సంతాపమ్ము.. మరి నీకేల సందేహమ్ము పార్థాబి అని గీతాసారాన్నీ మథించింది.. కొంతలో కొంత మాస్టారిని.. కొన్నాళ్లపాటు జనాల్ని మురిపించింది.. అమరదీపమై వెలసింది..!

అందాలు కనువిందు చేస్తుంటే.. నీ అందాలు కనువిందు చేస్తుంటే ఎదలోన గిలిగింత కాదా.. చూసే కనులకు నోరుంటే అది మధురగీతమే పాడదా.. ఎన్నో మధురగీతాల హిందీ ఆరాధన.. తెలుగులో కన్నవారికలలు.. తెలిసాయి రామకృష్ణ కళలు పాటలు రసగుళికలు.. మధువొలకబోసే మధురగీతాలు.. ఒక తరం ప్రేమికులకు మరపురాని సుభాషితాలు!

ఎదగడానికెందుకురా తొందరా.. ఎదర బతుకంతా చిందరవందర... అందాలరాముడి సూత్రాలు..

ఇంతే ఈ జీవితము చివరికి అంతా శూన్యము.. అమరదీపం ఆవేదన..

ఓర్నాయాల్డి.. నాయుడోరింటికాడ నల్లదుమ్మ సెట్టు నీడ నాయుడేమన్నాడే బుల్లి.. అబ్బ..గుండె ఝల్లుమన్నాదే బుల్లే.. అందరూ దొంగలే అల్లరి..

ఏమండీ పండితులారా ఏమంటారు..మీరేమంటారు.. బ్రహ్మం గారి ఆవేశం.. ఇవన్నీ సమపాళ్ళలో పలికించిన రామకృష్ణ స్వరం..అప్పుడప్పుడూ మండే భాస్వరం.. అలుగుటయే ఎరుంగని మహామహితాత్ముడజాత శత్రువే అలిగిన నాడు.. సాగరములన్నియు ఏకము కాకపోవు..ఈ కర్ణులు పది వేవురైనను.. నందమూరిని ఒప్పిస్తూ జనాలను మెప్పిస్తూ.. పాడిన పద్యాలు.. కళామతల్లికి నైవేద్యాలు.. మాస్టారి తర్వాత ఈ దాసుకే అనుభవైకవేద్యాలు..!

## 'ఇన్ఫినిటీ వ్యూ గ్లాస్ రూఫ్ 'చూపించిన ఎంజి విండ్సర్





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా తమ సరికొత్త వీడియోలో, ఎంతో అంచనాలు వేయబడిన ఎంజి విండ్సర్, భారతదేశపు మొదటి ఇంటెలిజెంట్ క్రాస్ ఓవర్ యుటిలిటీ వెహికిల్ సిఐఎన్) ఇన్ఫినిటి గ్లాస్ రూఫ్' ను చూపించింది, కారులోని విలాసవంతమైన క్యాబిన్ తో బయటి వాతావరణాన్ని నిరంతరంగా మిశ్రమం చేసి గొప్ప విలక్షణమైన డిజైన్ ఈ ఆవిష్కరణకు ఉంది, ప్రయాణికులకు మనోహరమైన డ్రైవింగ్ మాత్రమే కాకుండా విలక్షణమైన ఫీవర్ విలాసాన్ని చేర్చడమే. కాకుండా స్థలం బావాన్ని కూడా మెరుగుపరుస్తుంది.

సిఎల్ఎన్ శ్రేణిలో మొదటి ఏరో-టెకెజ్ సీట్లు ఇటీవల వెల్లడించిన తరువాత ఈ టీజర్ విడుదలైంది. ఇది ఇప్పటికి సౌకర్యం మరియు విభాసం కోసం కొత్త ప్రమాణం నెలకొల్పించి. ఈ ఫీచర్స్ ఆచరణీయత మరియు పనితీరుపై రాజీ లేని ప్రీమియు డ్రైవింగ్ అనుభవాన్ని కోరుకునే భారతదేశపు వినియోగదారుల కోసం ఎంజి విండ్సర్ ప్రముఖ ఎంపికలలో ఒకటిగా చేసింది.

ఇంటెలిజెంట్ సిఐఎన్ దిగ్గజపు నిర్మాణపరమైన కళాత్మకత రాచరికపు వారసత్వం,ఎంజి విండ్సర్ సూక్ష్మమైన కళాపనితరం శ్రేష్టతకు నిబద్ధతను ప్రదర్శిస్తుంది.

## డ్రగ్స్ కేసుపై వీడియో రిలీజ్ చేసిన నటి హేమ



నేను నిరపరాధిని.. దేనికైనా రెడీ అంటూ నటి హేమ వీడియో. నాపై పుకార్లు ప్రచారం చేశారు. డ్రగ్స్ టెస్టుల్లో నెగిటివ్ వచ్చింది. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం పవన్ అపాయింట్ మెంట్ కోసం ప్రయత్నిస్తున్నా. కొందరు నన్ను బ్లాకమెయిల్ చేశారు. - నటి హేమ

వి-శాఖ సమాచారమ్
బుధవారం 21-08-2024

## స్వార్థం దుఃఖహేతువు

మనుషులలో అత్యధికులు స్వార్థపరులే. నేను-నాది అని నిత్యం తపిస్తూ సంపద కూడబెట్టడమే పరమార్థమనుకుంటారు. భగవంతుడి సృష్టిని మొత్తం తామే అను భవించాలనుకుంటారు. ధర్మమా, అధర్మమా అని ఆలోచించకుండా సంపాదించే స్వార్థపరులు తమ సంపాదనకు సహకరించాలని సృష్టికర్తనే అర్థిస్తారు. నాకిది, నీకిది అంటూ భగవంతుడికే తమ అక్రమార్జనలో వాటా ఇవ్వజూపుతారు. ఒక కోరిక తరువాత మరో కోరిక తీరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తూ అంతులేని కోరికలతో సతమతమవుతుంటారు.లి

స్వార్థం మనిషి ఆలోచనా శక్తిని నశింపజేస్తుంది. మానవత్వాన్ని మంటగలుపు తుంది. స్వార్థపరత్వం మాత్సర్యాన్ని ప్రేరేపిస్తుంది. ఎదుటివారి పతనాన్ని కోరు కుంటుంది. స్వార్థపరుడు లోభిగా మారతాడు. లోభం మనసులో ఆశలు రేపుతుంది. దురాశ ధర్మవిరుద్ధమైన పనులను ప్రోత్సహిస్తుంది.

పాండవులకు అయిదు ఊళ్లయినా ఇవ్వజూపని దుర్యోధనుడి స్వార్థం కౌరవ వంశ నాశనానికి దారితీసింది. తన కుమారుడికే రాజ్యాభిషేకం చేయాలన్న కైకమ్మ స్వార్థపరత్వం దశరథుడి ప్రాణాలు తీసింది. తన స్వార్థం కోసం ఇతరులను బాధించాలనుకోవడం వినాశకరం.

శ్రీ రామానుజులవారు గురువుగారి నుంచి మంత్రోపదేశం పొందారు. మంత్రార్థాన్ని తన ఊరి వారందరికీ బోధించారు. గురువుగారు కోపగించారు. వాగ్దాన భంగం చేసి నందుకు తానొక్కడినే నరకానికి వెడతానని, ఎంతోమంది భక్తులు ముక్తిమార్గంలో పర మాత్ముడిని చేరుకోగలిగితే కలిగే ఆనందం నరకం కన్నా మిన్న అన్న శ్రీ రామానుజుల వారు పూజనీయులయ్యారు. నిస్వార్థ భావం మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది.

దానం సర్వశ్రేష్ఠమైనదని, న్యాయార్జిత విత్తాన్ని పాత్రుడికి దానం చేస్తే పరలోకంలో ఉన్నతమైన ఫలం లభిస్తుందని అరణ్యవాస సమయంలో వ్యాసమహర్షి ధర్మరాజుకు ఉపదేశించినట్లు మహాభారతం చెబుతోంది. పాండవుల మహా ప్రస్థానంలో ఒక కుక్క వారిని అనుసరించింది. సోదరులు పడిపోగా, ధర్మరాజును కుక్క దారిలో ద్రౌపది, చివరి వరకూ అనుసరించింది. ఇంద్రుడు రథంపై వచ్చి సశరీరంగా ధర్మరాజును స్వర్గానికి తీసుకు వెళతానం టాడు. ధర్మరాజు తనను అప్పటిదాకా అనుసరించిన కుక్కకు కూడా స్వర్గప్రాప్తి కలి గించమంటాడు. అందుకు ఇంద్రుడు అంగీకరించకపోతే ధర్మరాజు తానూ స్వర్గానికి రాలేనంటాడు. అప్పుడు కుక్క రూపంలో ఉన్న ధర్మదేవత యుధిష్ఠిరుణ్ని కొనియాడుతూ- ఒక కుక్క కోసం ఇంద్రుడి రథాన్ని కూడా పరిత్యజించిన ధర్మరాజుకు సమానులెవరూ స్వర్గంలో లేరని అంటాడు. అలా ధర్మరాజు.

పరమోత్కృష్టమైన దివ్యగతిని పొంది సశరీరంగా స్వర్గానికి వెళ్తాడు. నిస్వార్థ సేవకు ప్రతీక ప్రకృతి. నిస్వార్థంగా సేవ చేయాలన్న సత్యాన్ని మనిషి ప్రకృతి నుంచి నేర్చుకోవాలి. ఇతరుల ప్రయోజనాలు విస్మరించి అన్నీ తనకే కావాలన్న స్వార్థపరత్వం దుఃఖానికి హేతువవుతుంది. పరమేశ్వరుడైన తనను నిరంతరం అనంత భక్తితో చింతన చేస్తూ నిష్కామ భావంతో సేవించేవారి యోగక్షేమాలను తానే వహిస్తానని భగవానుడి గీతోపదేశం. భగవంతుడు మనిషికి సేవ చేసే శక్తిని, బుద్ధిని ప్రసాదించాడు. నిస్వార్థంగా సేవచేసే వారికి భగవంతుడి అండ లభిస్తుందనడంలో సందేహం లేదు.

మానవ జన్మ ఉత్తమమైనది. మానవుడు జ్ఞానవంతుడు. జ్ఞానానికి వివేకం తోడైతే మనిషి రాణిస్తాడు. మంచిచెడుల విచక్షణ తెలుసుకుని స్వార్థాన్ని కట్టడి చేయగలవాడే ఉత్తముడు. ఒకరికొకరు సహాయం చేసుకున్నప్పుడే మనుషుల మధ్య స్నేహ సంబంధాలు పరిఢవిల్లుతాయి. నిస్వార్థ సేవకులతో సమాజం శోభిస్తుంది.

## ప్రజా సమస్యలపై దృష్టి సారించిన కూటమి నాయకులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక 80వ వార్డులోనున్న శాంతినగర్ సులభ కాంప్లెక్స్‌లో ఉన్న మోటారు,వాటర్ ట్యాంకు పూర్తిగా పనిచేయకపోవడం వలన ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కూటమి నాయకులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ 8 వ వార్డు ఇంచార్జ్ బిఎస్ ఎంకే జోగి నాయుడు ఆధ్వర్యంలో 80 వార్డులో 23 25 పాత మున్సిపల్ వార్డుల్లో పర్యటించి సమస్యలను ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. సులభ కాంప్లెక్స్ వెలుపలు ఉన్న స్థలం కూడా బహిర్భూమి కింద వినియోగించడం వలన సులభ కాంప్లెక్స్ అనుకున్న ఉన్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని జోగి నాయుడు వారిని కోరారు.కొంతమంది ఆకతాయిలు సులభ కాంప్లెక్స్ పక్కన మందు తాగి మోటార్ వైర్లు పాడు చేస్తున్నారని వారు తీరు మార్చుకోకపోతే భవిష్యత్తులో పోలీసు వారి చేతిలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని జోగినాయుడు ఆకతాయిలను హెచ్చరించారు. శాంతినగర్ లో ఉన్న వాటర్ ట్యాంక్ మీటర్ కటౌట్లు పూర్తిగా పాడవడం వలన మోటర్ పనిచేయడం లేదని సంబంధిత అధికారులతో జోగి నాయుడు మాట్లాడి ఆ సమస్యను పరిష్కారం చేయవలసిందిగా కోరారు.బిజెపి 80వ వార్డు అధ్యక్షులు మారిశెట్టి భాస్కరావు మాట్లాడుతూ దాసరిగడ్డ రోడ్ లో ఉన్న సులభ కాంప్లెక్స్ పరిస్థితి కూడా అలాగే ఉందని అన్నారు.ఈ సమస్యలను కూటమి నాయకులు స్థానిక శాసన సభ్యులు కోణతాల రామకృష్ణ, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ టిడిపి నియోజవర్గం ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని జోగినాయుడు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు మారిశెట్టి భాస్కరరావు పాత మున్సిపల్ వార్డు అధ్యక్షులు బొడ్డేడ మురళి కాండ్రేగుల రాజు కర్రీ మల్లేశ్వరరావు విల్లూరి రమణబాబు బొడ్డేడ శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు బుద్ధ శ్రీనివాసరావు, సూరిశెట్టి రాముడు పెంటకోట గణేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు పెంటకోట చందర్రావు, సూరిశెట్టి నాగు బుద్ధ విశ్వనాధ్,మళ్ళ గణేష్, బుద్ధ లక్ష్మి అప్పారావు సూరిశెట్టి బల్లమ్మ పెంటకోట ప్రసాద్ సూరిశెట్టి మాధవ్ ప్రసాద్ బిజెపి నాయకులు మద్దాల నాగశివ రాపేటి సంతోష్ పాల్గొన్నారు.

## 'ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్' లేకుండా పొందిన 'కన్సెంట్ టు ఆపరేట్'

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వాతావరణ మార్పులతో పాటు గ్లోబల్ వార్మింగ్ వంటి సమస్యల మధ్య ప్రపంచంలో ఉన్న దేశాలు సంబంధిత ప్రభుత్వాలు మన మాతృభూమికి పొంచి ఉన్న విధ్వంసాన్ని నుంచి ఎలా ఎదుర్కోవాలి? రక్షించాలి? అనే దానిపై తీవ్రంగా ఆందోళన చెందుతున్నప్పుడు.. ఈ దక్షిణ భారతదేశంలో ఒక కంపెనీకి 'ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్' (ఈసీ) లేకుండా 'ఆపరేట్ చేయడానికి సమ్మతి' (సీటీఓ) మంజూరు చేయబడింది.

పర్యావరణ మంత్రిత్వ శాఖ నుంచి తప్పనిసరి 'పర్యావరణ క్లియరెన్స్' లేకుండానే ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) నుంచి 'కన్సెంట్ టు ఆపరేట్' (సీటీఓ)ని తారుమారు చేసి, పొందినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, %పీశిజుఖీజజ% ఇప్పటికే 20 సెప్టెంబర్ 2021న అన్ని రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులకు (%ప్రూజదీ%లు) ఈసీ లేకుండా సీటీఓని మంజూరు చేయకూడదని లేదా పునరుద్ధరించకూడదని ఒక ఆర్డర్ పంపింది.

ముఖ్యంగా, పర్యావరణ (రక్షణ) చట్టం, 1986లోని సెక్షన్ 5 ప్రకారం MoEFCC ఈ ఆదేశాలను జారీ చేసింది. ఇది దేశం మొత్తానికి తప్పనిసరి. అందువల్ల, APPCB అటువంటి వివాదాస్పద CTO (సమ్మతి ఉత్తర్వు సంఖ్య APPCB/VSP/20298/HO/CTO/2013 తేదీ 02/08/2024 తేదీ) ఈ రాష్ట్రంలోని కంపెనీకి జారీ చేసినందుకు APPCB స్కానర్‌లో ఉన్నట్లు నివేదించబడింది. కంపెనీకి తప్పనిసరి EC లేదని ఆరోపించినట్లు వర్గాలు పేర్కొన్నాయి.

అటువంటి అక్రమ సీటీఓ జారీ ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న పరిశ్రమలకు చిత్తశుద్ధి లేని APPCB అధికారుల మధ్య అపవిత్ర బంధాన్ని చూపుతుంది. రాష్ట్ర దర్యాప్తు సంస్థలతో పాటు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) చేత సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు.

చట్టం ద్వారా ఇచ్చిన ఆదేశాలను పాటించకుండా ఇటువంటి సీటీఓ ఉత్తర్వును జారీ చేయడం ఒక సంస్థగా APPCB ప్రతిష్టను పర్యావరణం, వాతావరణాన్ని కాపాడటానికి ఉద్దేశించిన చట్టం గొప్ప ఉద్దేశ్యాన్ని కూడా పాడు చేయడమేనని APPCB మరచిపోకూడదని నిపుణులు వ్యాఖ్యానించారు. ఏ ధర్మకైనా భవిష్యత్ తరాల కోసం.

ఇప్పటికే అంతరించిపోతున్న మన అమూల్యమైన పర్యావరణానికి రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులు సంరక్షకులుగా, కాపలాదారుగా పని చేయాల్సిన సమయంలో తమకు అప్పగించిన అధికారాలను దుర్వినియోగం చేస్తోందని ఆగ్రహించిన పర్యావరణవేత్తలు కూడా APPCB ఇటువంటి అద్భుతమైన చర్యలు విశ్వాస లోపాన్ని ఎత్తి చూపుతున్నాయని వ్యాఖ్యానించారు.

## వసతిగృహాలలో తనిఖీలు నిర్వహించాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలోని అన్ని వసతిగృహాలు, చిన్నారుల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేయాలని, వసతులు,వాటికి అనుమతులు ఉన్నది, లేనిది పరిశీలించాలని, అనుమతులు లేని వాటిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో గల అన్ని ప్రభుత్వ, ప్రయివేటు వసతిగృహాలు, చిన్నారుల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేయాలని, వాటిలో కల్పిస్తున్న వసతులు పరిశీలించాలన్నారు. ప్రైవేట్ వసతిగృహాలు తనిఖీ చేసి అనుమతులు పరిశీలించాలని, తనిఖీ లపై మండల వారీగా నివేదిక అందజేయాలని తెలిపారు. అనుమతులు లేకుండా ఎక్కడైనా వసతిగృహాలు, సంరక్షణకేంద్రాలు నిర్వహిస్తున్నట్లయితే వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అందులో గల పిల్లలను ప్రభుత్వ వసతిగృహాలకు తరలించాలన్నారు. అనుమతులు లేకుండా వసతిగృహాలు, సంకర్షణ కేంద్రాలు నిర్వహించేవారిపై కేసులునమోదు చేయాలని తెలిపారు. మండల అభివృద్ధి అధికారులు, బిసి, సోషల్ వెల్ఫేర్ అధికారులు వెంటనే అన్ని హాస్టల్ లను తనిఖీలు చేసి రిపోర్టు అందజేయాలని తెలిపారు. వార్డెన్లు వసతిగృహంలో ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వసతిగృహాలలో నాణ్యతతో కూడిన, తాజా ఆహారాన్ని అందించాలని, అనుమతి లేకుండా బయటివారు అందించే ఆహారపదార్థాలు స్వీకరించకూడదని జిల్లా కలెక్టరు తెలిపారు.

ఎవరైనా వసతిగృహంలో బోజనం ఏర్పాటుకు సిద్ధపడినట్లయిన, వసతిగృహంలోనే ఆహారపదార్థాలను వండి వడ్డించేలా చర్యలు తీసుకోవాలని, ఆహారనాణ్యతను పరిశీలించినతరువాతే పంపిణీచేయాలని తెలిపారు. ప్రభుత్వ వసతిగృహాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విషపురుగులు సంచారం లేకుండా చర్యలుచేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి గయాజుద్దీన్, జిల్లా బి. సి వెల్ఫేర్ అధికారి ఎస్.కృష్ణ, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పివిటిజిల సమీకృత అభివృద్ధి ధ్యేయం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రిమిటివ్ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్ (పివిటిజి)ల సమీకృత అభివృద్ధి ధ్యేయం కావాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. పి.ఎం జన్ మాన్ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మంగళ వారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవ అభివృద్ధి సూచికలు గణనీయంగా మార్పు చెందాల్సిన అవసరం ఉందన్నారు. తాగునీరు, విద్య, ఆరోగ్యం, గృహాల కల్పన శత శాతం కల్పించుట లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ జీవన ప్రమాణాలలో మంచి మార్పులు రావాలని అన్నారు. అందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కుటుంబం యూనిట్ గా ప్రణాళికలు ఉండాలని ఆయన చెప్పారు. జన్ మాన్ కార్యక్రమంను పెద్ద ఎత్తున ఉపయోగించుకోవాలని ఆయన చెప్పారు. రహదారులు అనుసంధానం కాని గిరిజన ఆవాసాలకు రహదారులు నిర్మాణానికి సమగ్ర అంచనాలతో ప్రతిపాదనలు సమర్పించాలని పంచాయతీరాజ్ ఇంజినీర్లను ఆదేశించారు. ప్రతి గ్రామానికి చెందిన పూర్తి వివరాలు సిద్ధంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో అవసరం ఉన్న వసతి గృహాలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వరం రోజుల్లో సమర్పించాలని ఐటీడీఏ అధికారులను అదేశించారు. సీతంపేట ఐటీడీఏ పరిధిలో నిర్మిస్తున్న ఏడు బహుళార్థక వినియోగ సామాజిక భవనాలు డిసెంబరు నాటికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. మొబైల్ టవర్లను నెల రోజుల్లో పూర్తి చేయాలని ఆయన అన్నారు. జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి మాట్లాడుతూ వందకు పైగా జనాభా కలిగిన 43 ఆవాసాలకు 38.65 కిలోమీటర్ల మేర 19 అనుసంధాన రహదారులు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. పరిపాలన అనుమతులు మంజూరు కావలసి ఉందన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మరియు పార్వతీపురం ఐటీడీఏ ఇన్ ఛార్జ్ ప్రాజెక్టు అధికారి ఎస్ ఎస్ శోబిక, సీతంపేట ఐటిడిఎ ఇన్ ఛార్జ్ ప్రాజెక్టు అధికారి వి వెంకట రమణ, జిల్లా రెవిన్యూ అధికారి మరియు గృహ నిర్మాణ సంస్థ అధికారి జి కేశవ నాయుడు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా విద్యా శాఖ అధికారి జి పగడాలమ్మ డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారి ఎం జేమ్స్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి సింహాచలం, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఎం ఎన్ రాణి, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎం రుక్మాంగదయ్య, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారులు ఏ.మురళీధర్, జి.చినబాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ పార్వతి, డిప్యూటీ డి.ఎం.హెచ్. ఓ డా టి జగన్మోహన రావు, ప్రోగ్రాం అధికారి ఎం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కెజిహెచ్‌లో చిన్నారులను పరామర్శించిన వంశీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కలుషిత ఆహారం తిని కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న చిన్నారులను దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులపై స్థానిక వైద్యులతో మాట్లాడి తెలుసుకున్నారు. చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి వారికి ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 39 మంది చిన్నారుల్లో 24 మంది క్షేమంగా ఉన్నారని 12 మందికి చికిత్స పొందుతున్నారని, 3 అత్యవసర చికిత్స పొందుతున్నారని తెలిపారు. చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కలెక్టర్ వైద్య సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు అని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సంస్కృత పునరుద్ధరణకు గ్రంథాలయాలు, విద్యా సంస్థలు కృషి చేయాలి

### ఘనంగా సంస్కృత భాషా దినోత్సవం వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సంస్కృత భాష పునరుదర్ధరణకు గ్రంథాలయాలు, విద్యా సంస్థలు కృషి చేయాలని సంస్కృత భారతి సంస్థ రాష్ట్ర సంపర్క్, విశ్రాంత సంస్కృత అధ్యాపకులు మహీధర్ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో సోమవారం రాత్రి జరిగిన సంస్కృత భాషా దినోత్సవం వేడుకల్లో ఆయన మాట్లాడుతూ 14 ఏళ్ల వయస్సు నిండిన వారు పత్రాలయం ద్వారా ఇంటి నుండే సంస్కృత భాషను నేర్చుకోవచ్చన్నారు. భారతీయులందరికీ సంస్కృతాన్ని వ్యావహారికంగా తీసుకురావటం కోసం స్పష్టమైన దృక్పథంతో సంస్కృత భారతి సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపట్టిందన్నారు. ప్రాచీన గ్రంథాలలో నిండి ఉన్న విజ్ఞానాన్ని బహిర్గతపరచడమే కాకుండా ఆధునిక శాస్త్రీయ పరిశోధనలకు అనుగుణంగా సంస్కృత విజ్ఞానాన్ని అందరూ అలవరచుకోవాలని నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ భారతదేశంలో సంస్కృతి, సంప్రదాయాలకు సంస్కృత భాష జన్మనిచ్చిందన్నారు. సంస్కృత భాషను జన బహుళ్యంలో సహజ భాషగా తీసుకురావాల్సిన బాధ్యత పాలకులు, స్వచ్ఛంద సంస్థలపై ఆధారపడి ఉందన్నారు. జ్యోతిష పండితులు కోమాల్లపల్లి నందన శర్మ మాట్లాడుతూ భాషలను పుట్టించిన తల్లి సంస్కృత భాష అన్నారు. కార్యక్రమంలో సంస్కృత భారతి సంస్థ ప్రతినిధులు విల్లూరి జై శ్రీమాన్, కొణతాల మార్చుల్ నాయుడు, ఆవుపాటి త్రినాథ్, జయంతి శివప్రసాద్, ఓం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


## జగన్ కొంత కాలం నోరు తెరవకపోవడమే మంచిది: గొట్టిపాటి రవికుమార్

వెలిగొండ ప్రాజెక్టుపై మాట్లాడే అర్హత కూడా వైసీపీ అధినేత జగన్‌కు లేదని ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఈ ప్రాజెక్టుకు గెజిట్ నోటిఫికేషన్ రాకుండా అడ్డుకున్నది జగనేనని విమర్శించారు. గతంలో చంద్రబాబు సూచనతో ప్రకాశం జిల్లా నేతలు అందరం ఢిల్లీకి వెళ్లామని, ప్రాజెక్టు కోసం అప్పటి కేంద్ర మంత్రిని కలిశామని చెప్పారు.

అయితే అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తో జగన్ కుమ్మక్కై, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని మండిపడ్డారు. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని నాశనం చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని వ్యవస్థలను ఐదేళ్ల పాటు నాశనం చేశారని విమర్శించారు.

గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటు పోయి మూడేళ్లైనా దాన్ని పెట్టలేని దుస్థితిలో గత వైసీపీ ప్రభుత్వం ఉందని గొట్టిపాటి ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వ అసమర్థత వల్లే అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిందని, పులిచింతల గేటు కొట్టుకుపోయిందని విమర్శించారు. వైసీపీ నేతలు చేసిన ఇసుక దోపిడీతో ప్రాజెక్టుల భద్రతకు ముప్పు వాటిల్లిందని అన్నారు. జగన్ కొంత కాలం పాటు నోరు తెరవకపోవడమే మంచిదని, లేకపోతే ప్రజలు బుద్ధి చెపుతారని హెచ్చరించారు.

# రక్తాన్ని పెంచే జ్యూస్‌లు



రక్తహీనత అనేది ఎర్ర రక్తకణాల సంఖ్య, హిమోగ్లోబిన్ పరిమాణంలో తగ్గుదల కారణంగా వచ్చే సమస్య. ఫలితంగా రక్తంలో ఆక్సిజన్ తగ్గుతుంది. ఇది వివిధ రకాల వైద్య, ఇతర రకాల వైద్య, భౌతిక కారకాల కారణంగా వచ్చే సమస్య. ఇతర అనారోగ్య సమస్యల కారణంగా వస్తుంది. దీంతో అనేక సమస్యలు ఎదురవుతాయి. అలా కాకుండా రక్తాన్ని పెంచే ఫుడ్స్ కొన్ని ఉన్నాయి.

సాధారణంగా, విటమిన్ బి 12, ఫోలిక్ యాసిడ్, ఐరన్ లోపం వల్ల వ్యక్తుల్లో రక్తహీనత ఏర్పడుతుంది. జెనెటిక్ డిస్పోజిషన్స్, ఎండోక్రైన్ డిజార్డర్స్ కూడా రక్తహీనతకు దారితీసే కారకాలు. ఆయుర్వేదం ప్రకారం, శరీరంలో అసహజమైన దిశలో ప్రవహించే వికృత పిత్త దోషం వల్ల పోషకాహార లోపాలు ఏర్పడతాయి.

రక్తహీనతతో బాధపడుతున్నప్పుడు ఆహారం లో ఇనుము, విటమిన్ బి 12 ఎక్కువగా ఉండే పదార్థాలను తినడం, చిప్స్, ఊరగాయలు, పులియబెట్టిన ఆహారాలు, చేపలు, మొదలైన పులుపు, కారం, ఉప్పగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండడం తప్పనిసరి. దానిమ్మ, జామకాయ, నారింజ, అత్తిపండ్లు, యాపిల్స్, బచ్చలికూర, బీట్ రూట్, టమాటో, క్యాబేజీ వంటి పండ్లు, కూరగాయలను క్రమం తప్పకుండా భోజనం లో చేర్చుకోవాలి. పప్పులు, మాంసాలు, మెంతులు, నువ్వులు, ధనియాల వంటి విత్తనాలు తీసుకుంటే మంచిది. ఎందు కంటే ఇందులో ఐరన్, ముఖ్య పోషకాలు పుష్కలంగా ఉంటాయి.

తిప్పతీగ, లోధ్రా, మండూర, పునర్నవ వంటి ఆయుర్వేద మూలికలు కూడా రక్తహీనతను తగ్గిస్తాయి. ఉత్తమ ఫలితాల కోసం ఆయుర్వేద నిపుణులని సంప్రదించిన తర్వాత తీసుకో వాలని అంటారు.

దానిమ్మ, గూస్బెర్రీ, నారింజ, అత్తిపండ్లను, యాపిల్స్ వంటి పండ్లు, కూరగాయల రసం తీసుకోవాలి. బచ్చలికూర, బీట్‌రూట్, టమాటో, క్యాబేజీ వంటి పదార్థాలతో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచేందుకు స్మూతీ తయారు చేయండి. మెంతులు, నువ్వులు, ధనియాలను కూడా రసంలో వేయొచ్చు. ఎందుకంటే, అవి ఇనుము, ముఖ్య పోషకాలతో నిండి ఉంటాయి. కాబట్టి రక్తహీనత రోగులకు సహాయ పడతాయి. ప్రూనే జ్యూస్ హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచే అద్భుత మొక్క ఆధారిత డ్రింక్. తిప్పతీగ కూడా రక్తహీనత సమస్యను దూరం చేస్తుందట.

సిట్రస్ జ్యూస్, విటమిన్ సి ఎక్కువగా ఉండే ఇతర ఆహారాన్ని అదే టైమ్‌లో ఐరన్ ఎక్కువగా తీసుకోవడం ద్వారా మీరు మీ శరీరంలో ఐరన్ గ్రహించే సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. ఆరెంజ్ జ్యూస్, ఇతర సిట్రస్ డ్రింక్స్‌లో విటమిన్ సి ఉంటుంది. ఇది మీ శరీరంలోని ఐరన్ గ్రహించడాన్ని మెరుగు పరుస్తుంది. బ్రోకలీ విటమిన్ సి కి మంచి మూలం.

# గుండెనొప్పి వచ్చేముందు కనపడే లక్షణాలు



ఈ మధ్యకాలంలో హృదయ సంబంధిత సమస్యలు ఎక్కువై పోయాయి. ముఖ్యంగా మహమ్మారి వచ్చినప్పటి నుండి కూడా చాలా మంది హృదయ సంబంధిత సమస్యలతో సతమతమవుతున్నారు. ఏది ఏమైనా మనం తీసుకునే ఆహారం, సరైన జీవన విధానం బాగుంటే తప్పకుండా ఆరోగ్యం బాగుంటుంది.

హార్ట్ ఎటాక్ అనేది సాధారణంగా కార్డియో వాస్కులర్ సమస్య. విశ్వ వ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. పురుషులు మరియు మహిళలు కూడా హార్ట్‌ఎటాక్ సమస్యలతో బాధ పడుతున్నారు. అయితే పురుషులతో పోల్చి చూస్తే మహిళలకు ఈ సమస్య ఎక్కువగా వస్తోంది. వాళ్లలో సివియర్‌గా ఉంటుంది అని తెలుస్తోంది. అయితే పురుషుల్లో హృదయ సంబంధిత సమస్యలను డిటెక్ట్ చేయొచ్చు.

కానీ మహిళల్లో సమస్యను డిటెక్ట్ చేయడం కాస్త కష్టమే అని రీసెర్చర్లు అంటున్నారు. ముందుగా లక్షణాలను గుర్తించి మెడికల్ సపోర్ట్ తీసుకోవడం తో కొంత పర్వాలేదు అంటున్నారు నిపుణులు.

నిజంగా హృదయ సంబంధిత సమస్యలు చాలా సడన్‌గా వస్తాయి. దీని వల్ల కనుక్కోవడం కూడా కష్టంగా ఉంటుంది. అలానే మెడికల్ సపోర్ట్ కూడా ఉండదు. సాధారణంగా పురుషులు హృదయం కంటే మహిళలు హృదయం చిన్నగా ఉంటుంది. అలానే గుండెల్లో ఉండే వాల్స్ చాలా సన్నగా ఉంటాయి. దీనితో పురుషుల్లో కంపేర్ చేసుకుంటే మహిళల్లో పది శాతం రక్తం తక్కువ పంపిణీ అవుతుంది. అదే విధంగా మహిళలు ఎక్కువ ఒత్తిడికి కూడా గురవు తుంటారు. దీంతో పల్స్ రేటు పెరిగిపోతుంది.

అప్పుడు రక్తంని గుండె ఎక్కువ పంప్ చేస్తుంది. అదే ఒకవేళ పురుషుడు ఒత్తిడికి గురైతే బ్లడ్ ప్రెషర్ పెరుగుతుంది. అయితే బయోలాజికల్ పరంగా చూసుకున్నట్లయితే మహిళలు హృదయ ఆరోగ్యానికి మరింత శ్రద్ధ తీసుకోవాలి. ఎందుకంటే హార్ట్ ఎటాక్లని ముందుగా గుర్తించడం కష్టం.

**మహిళల్లో వచ్చే సమస్యలు:** అయితే మహిళల్లో వచ్చే అనారోగ్య సమస్యల గురించి ఇప్పుడు చూద్దాం. మహిళలల్లో కార్డియో వాస్కులర్ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. అలానే ఎండో మెట్రియాసిస్, ఓవరీ డిసీజ్, డయాబెటిస్, హైబీపీ ప్రెగ్నెన్సీ సమయంలో రావడం లాంటి వాటి వల్ల హార్ట్ ఎటాక్ చాన్సులు ఎక్కువగా ఉంటాయి. అదే విధంగా మహిళలు హై బీపీ, హై బ్లడ్ షుగర్ లెవెల్స్, హై కొలెస్ట్రాల్ లెవెల్స్ స్మోకింగ్ అండ్ ఒబెసిటీ సమస్యలనే పురుషులులాగే ఎదుర్కోవాల్సి వస్తుంది. కనుక పురుషులతో కంపేర్ చేసి చూస్తే మహిళల్లో హార్ట్‌ఎటాక్ సమస్యలు ఎక్కువ అవుతాయి.

**మహిళలకి ఇబ్బంది ఉండదా:** సాధారణంగా మనం సినిమాల్లో చూసినట్లయితే హార్ట్‌ఎటాక్ రాగానే చెస్ట్ పెయిన్ వస్తుంది ఎందుకంటే బ్లడ్ ఫ్లో గుండెలో తగ్గుతుంది. కానీ మహిళలకి హార్ట్‌ఎటాక్ సమయంలో చెస్ట్ పెయిన్ రాదు. ఇతర కొన్ని లక్షణాలు వాళ్ళలో కనిపిస్తాయి. దీని కారణంగా ట్రీట్మెంట్ చేయడం కూడా కష్టం అవుతుంది.

ఎందుకంటే లక్షణాలని గుర్తించలేరు కాబట్టి దీని కారణంగా మరింత ప్రమాదంగా మారుతుంది. కొందరు మహిళల్లో చెస్ట్‌లో నొప్పి ఉండే అవకాశం ఉంటుంది. హార్ట్ ఎటాక్ రావడానికి కొన్ని వారాల ముందు చెస్ట్ పెయిన్ వచ్చే అవకాశం ఉంటుంది. కానీ దానిని గుర్తించడం చాలా కష్టం. ఎందుకంటే చాలా తక్కువ మందిలో మాత్రమే ఈ లక్షణాన్ని మనం గుర్తించవచ్చు.

**వయసు ప్రభావం:** మహిళలు బాగా పెద్దవాళ్ళు అయినప్పుడు ఈ సమస్యలు వస్తాయి. ఈస్ట్రోజన్ లెవెల్స్ హృదయ సంబంధిత సమస్యలు రాకుండా చూసుకుంటాయి. 60 ఏళ్ళు వచ్చే సరికి ఈస్ట్రోజన్ లెవెల్స్ తగ్గుతాయి. దీని కారణంగా కార్డియో వాస్క్యులర్ సమస్యలు డెవలప్ అవుతాయి. పైగా ఆ వయసు చేరుకునేటప్పటికి డయాబెటిస్, హైబీపీ వంటి సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంటుంది. దీంతో హార్ట్ ఎటాక్ చాలా ప్రమాదక రంగా మారుతుంది.

**మహిళల్లో హార్ట్ ఎటాక్ యొక్క లక్షణాలు :** ఇక మనం మహిళల్లో హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు ఎలాంటి లక్షణాలు చూడొచ్చు అనేది చూస్తే పురుషుల్లో ఉండే లక్షణాలు మహిళల్లో కనపడవు. అయితే మహిళల్లో ఎలాంటి లక్షణాలను మనం గుర్తించవచ్చు అనేది చూస్తే హార్ట్ ఎటాక్ సమస్య ఉంటే గుండె బాగా బరువుగా ఉన్నట్లు పిండేసినట్లు అనిపిస్తుంది. అలానే చాలా అన్ కంఫర్టబుల్‌గా అనిపిస్తుంది. అదే విధంగా కొంచెం నొప్పి కూడా ఉంటుంది. చేతులు, మెడ, నడుము భాగాల్లో నొప్పులు వస్తాయి.

మెడ, చేతులు, నడుము ఇలా కొన్ని శరీర భాగా ల్లో నొప్పి కలుగుతుంది. ఇవి హార్ట్ ఎటాక్ లక్షణాలు అవ్వచ్చు. అలానే కడుపు నొప్పి కూడా ఉంటుంది. ఏదో ఏనుగు మీద కూర్చున్నంత ఒత్తిడి పడింది అంటే కచ్చితంగా అది హార్ట్ ఎటాక్ లక్షణం అని చెప్పొచ్చు. అలానే గుండెలో మంట, స్టమక్ క్యాన్సర్ లాంటి లక్షణాలు కూడా కనపడే అవకాశం ఉంటుంది.

ఈ మధ్య కాలం లో హృదయ సంబంధిత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి. కాబట్టి మహిళలు అయినా పురుషులైనా చాలా జాగ్రత్తగా ఉండాలి. వీలైనంత వరకు హృదయానికి మేలు చేసే పద్ధతులు పాటించాలి. సరైన ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, ఒత్తిడి లేకుండా ఉండడం, సమాన బరువు ఉండడం, స్మోకింగ్, ఆల్కహాల్ వంటి వాటికి దూరంగా ఉండటం ఇలా తగినన్ని జాగ్రత్తలు తీసుకుంటే కచ్చితంగా ఆరోగ్యంగా ఉండొచ్చు. కాబట్టి ప్రతి ఒక్కరు కూడా హృదయ సంబంధిత సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని మంచిగా జీవన విధానాన్ని పాటించి ఆరోగ్యంగా జీవించండి.

# ఏ నూనెలో ఏముంది !



చాలా మందికి జుట్టు ఊడిపోతుంటుంది. పర్యావరణ కాలుష్యం, సరైన లైఫ్‌స్టైల్ లేకపోవడం, చెడు అలవాట్లు, కఠినమైన నీరు జుట్టుపై ఎఫెక్ట్ చూపిస్తాయి. ఇది అనేక కారణాల వల్ల వస్తుంది. మనం ప్రతిరోజు 100 వెంట్రుకలు కోల్పోవడం సాధారణమైనప్పటికీ, మీరు మీ వేళ్ళతో జుట్టుని సరిచేసినప్పుడల్లా మరింత జుట్టు ఊడుతుంది. అటువంటి జుట్టు రాలడం పరిస్థితులను పరిష్కరించేందుకు 5 బెస్ట్ ఆయిల్స్ ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

ఇవి మీ జుట్టు సమస్యల్ని తీర్చి త్వరగా పెరిగేలా చేస్తాయి. మీరు చేయాల్సిందల్లా ఆయిల్ డిస్పెన్సర్ బాటిల్‌లో అన్ని నూనెలను సమానంగా కలిపి వారానికి రెండు సార్లు వాడండి.

**కొబ్బరి నూనె:** ఇండియాలో ఉత్పత్తి చేసిన కొబ్బరి నూనె ప్రోటీన్ లోపాన్ని సరిచేస్తుంది. కొబ్బరి నూనెతో రెగ్యులర్‌గా మసాజ్ చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గి, మెత్తగా చక్కగా కనిపిస్తుంది. కొబ్బరి నూనెలో ఉండే ఫ్యాట్ చైన్స్ క్యూటికల్స్‌ని తగ్గస్తాయి. జుట్టుని లోతుగా హైడ్రేట్ చేస్తాయి.

**ఆముదం:** ఇతర నూనెల మాదిరిగా కాకుండా, ఆముదంలో ఎక్కువగా యాంటీ ఆక్సిడెంట్స్, ప్రోటీన్స్, విటమిన్స్, కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. అందువల్ల తలకి పోషణని అందిస్తుంది. జుట్టు సాఫ్ట్‌గా మారేందుకు అవసరమైన పోషకాలు అందుతాయి. ఇది జుట్టుని బలపరుస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. దీంతో మీ సమస్య పరిష్కారమ వుతుంది.

**బాదం నూనె:** పొడి జుట్టు చివర్లు చాలా రఫ్‌గా ఉంటాయి. పెళుసుగా మారి ఊడిపోతుంటాయి. ఈ సమస్యను తగ్గించుకోవాలంటే బాదం నూనె రెగ్యులర్‌గా అప్లై చేయండి. తక్కువ డ్యామేజ్ అయిన జుట్టు చివర్లు దీని ద్వారా తగ్గుతాయి. బాదం నూనెలో ఎక్కువగా విటమిన్ ఇ ఉంటుంది. ఇది సహజ యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గించి, రిపేర్ చేస్తుంది.

**ఆలివ్ ఆయిల్:** ఆలివ్ ఆయిల్ జుట్టు రాలడానికి కారణమయ్యే డై హైడ్రోటెస్టోస్టిరాన్, డిహెచ్‌టీ అనే హార్మోన్‌ని బంధించకుండా నిరోధిస్తుందని అధ్యయనాలు చెబుతు న్నాయి. దీని వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. మీ జుట్టులో చుండ్రు ఉంటే ఆలివ్ ఆయిల్‌లోని యాంటీ ఫంగల్ లక్షణాలు దానిని క్లియర్ చేస్తాయి. ఆలివ్ ఆయిల్ మాయిశ్చరైజింగ్ ప్రభావాలు జుట్టుని పెరిగేలా చేస్తాయి.

**రోజ్ మెరీ ఆయిల్:** రోజ్ మెరీ ఆయిల్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహించేందుకు మినాక్సిడిల్‌లా ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందని ఓ అధ్యయనం చెబుతుంది. మగవారి బట్టతల ట్రీట్‌మెంట్‌కి ఇది ఓ ఎంపిక. పొడవైన, మెరుస్తున్న జుట్టుని పొందాలంటే పైన చెప్పిన ఏదో ఒక ఆయిల్ లేదా అన్ని కలిపి దానికి 10 చుక్కల రోజ్‌మెరీ ఎసెన్షియల్ ఆయిల్ రాసి రెగ్యులర్‌గా మసాజ్ చేయండి. సమస్య పరిష్కారమవుతుంది.

# చింతపండుతో చెమక్కు మనిపించే అందం



కూరల్లో, పచ్చళ్లో పులుపు రుచి కోసం చింతపండును ఎక్కువగా వాడుతుంటాం. చింతపండు మీ చర్మాన్ని అందంగా, ఆరోగ్యంగా ఉంచడానికీ సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. చింతపండు లో విటమిన్స్, ఐరన్, పొటాషియం, ఫైబర్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీఆక్సిడెంట్ గుణాలు పుష్క లంగా ఉంటాయి. ఇవి మొటిమలు, మచ్చలు వంటి చర్మ సమస్యలను తగ్గించడానికి, చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చడానికి సహాయపడుతుంది?

**బ్లీచ్‌గా:** చింతపండు న్యాచురల్ బ్లీచ్‌గా సహాయపడుతుంది. కొద్దిగా చింతపండును తీసుకొని పావుగంట పాటు వేడినీటిలో నానబెట్టాలి. తర్వాత చింతపండును మెత్తగా పిసికి గుజ్జు తీయాలి. ఈ గుజ్జులో అరటిపండు గుజ్జు, శెనగపిండి వేసి పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని ముఖానికి, చేతులకు అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వం డి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇది బ్లీచింగ్ ఏజెంట్‌లా పనిచేసి, చర్మాన్ని శుభ్రం చేస్తుంది. ఇది చర్మంపై పేరుకున్న వ్యర్థాలను, డెడ్ స్కిన్ సెల్స్‌ను తొలగిస్తుంది. మీ చర్మాన్ని తాజాగా మారుస్తుంది.

**టోనర్‌గా:** రెండు చెంచాల చింతపండు రసాన్ని తీసుకొని దీనికి రెండు చెంచాల టీ డికాషన్‌ను కలపాలి. ముఖం శుభ్రం చేసుకున్న తర్వాత, ఈ మిశ్రమాన్ని దూదిలో ముంచి ముఖానికి అప్లై చేసుకోవాలి. పదిహేను నిమిషాలపాటు ఆరనిచ్చి చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇది న్యాచురల్ టోనర్‌లా పనిచేస్తుంది.

**స్క్రబ్:** చింతపండు గుజ్జును కొద్దిమొత్తంలో తీసుకొని దానికి టేబుల్ స్పూన్ నిమ్మరసం, అరచెంచా బేకింగ్ సోడా, చెంచా పంచదార కలపాలి. ఈ మిశ్రమంతో శరీరాన్ని మృదువుగా మర్దన చేసుకొని పదిహేను నిమిషాల తర్వాత వేడినీటితో స్నానం చేయాలి. మీరు జిడ్డు చర్మం, మొటిమలతో బాధపడు తుంటే ఈ స్క్రబ్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది.

**మొటిమలు తగ్గించండి:** టేబుల్ స్పూన్ చింతపండు గుజ్జును తీసుకోవాలి. దీనికి ఒక చెంచా ముల్తానీ మట్టి, కొద్దిగా రోజ్‌వాటర్ కలపాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపి ముఖానికి, మెడకు మాస్క్‌లా వేసుకోవాలి. పదిహే ను నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేసుకోవాలి. మొటిమల సమస్య ఉన్నవారు ఈ ప్యాక్ తరచుగా వేసు కుంటే మొటిమల సమస్యకు చెక్ పెట్టవచ్చు.

**చర్మం కాంతివంతంగా మెరవాలంటే :** ప్రకాశవంతమైన చర్మం కోసం కొద్దిగా చింతపండును తీసుకొని సరిపడినన్ని నీళ్ళు పోసి కాసేపు వేడిచేయాలి. చల్లారిన తర్వాత చింతపండు నుంచి గుజ్జును వేరుచేయాలి. టేబుల్‌స్పూన్ గుజ్జును తీసు కొని దానికి అరచెంచా పసుపు కలపాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి, ఆరిన తర్వాత గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే చర్మం ప్రకాశవంతంగా మారుతుంది.

# వంటింటి శుభ్రం కోసం వంటింట్లోనే తయారయ్యే స్ప్రే



చాలా మంది ఇళ్ళల్లో నిమ్మకాయల్ని వాడుతుంటారు. వీటిని వాడాక ఆ తొక్కల్ని పారేస్తుంటారు. కానీ, ఈ తొక్కలతో కిచెన్ సింక్, ఎన్నో వస్తువుల్ని క్లీన్ చేయొచ్చు.

నిమ్మకాయల వల్ల ఎన్నో లాభాలున్నాయి. నిమ్మరసం తీసుకోవడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. నిమ్మకాయల్ని ముఖ్యంగా ఆహారంలో తీసుకోవడం వల్ల విటమిన్ సి అందుతుంది. అంతేకాదు, ఈ నీటిని తీసుకుంటే చాలా వరకూ ఆరోగ్య సమస్యలు కూడా తగ్గుతాయి. అయితే, వీటి తొక్కల్ని అలానే పారేయకుండా కొన్ని పనులకి వాడొచ్చు. అవేంటో తెలుసుకుందాం.

**ఫ్రిజ్‌లో వాసన :** ఫ్రిజ్‌లో అన్ని వస్తువులు పెడుతుంటాం. దాని వల్ల కొన్నిసార్లు ఫ్రిజ్ నుంచి వాసన వస్తుంటుంది. అలా కాకుండా ఉండాలంటే నిమ్మచెక్కని పెట్టండి. నిమ్మ తొక్కను ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల ఫ్రిజ్‌లోని వాసన చాలా వరకూ పోతుంది.

**నోటి ఆరోగ్యానికి:** నిమ్మకాయలో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. విటమిన్ సి నోటి పరిశుభ్రతని, దంత సంరక్షణని కాపాడుతుంది. అదే విధంగా, రక్తపోటుని తగ్గించడంలో కూడా నిమ్మతొక్క బాగా పనిచేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడు తుంది. దీనిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీని వల్ల గుండెకి మంచిది.

**క్లీనింగ్ స్ప్రే :** వాడిన నిమ్మతొక్కల్ని ఉపయోగించి క్లీనింగ్ స్ప్రే కూడా చేయొచ్చు. దీని వల్ల కిచెన్‌ని క్లీన్ చేయొచ్చు.

**ఎలా చేయాలో చూద్దాం:**

వాడిన నిమ్మ తొక్కల్ని చిన్నగా కట్ చేయండి. వీటిని స్ప్రే బాటిల్‌లో వేయండి. దానిలో అరకప్పు ప్లెయిన్ వెనిగర్ వేయండి. అందులోనే చెంచా ఉప్పు, డిష్ వాష్ లిక్విడ్ వేయండి. కొద్దిగా నీరు వేసి బాగా కలపండి. ఎలాంటి కెమికల్స్ లేని మంచి లెమన్ సెంటెడ్ క్లీనింగ్ స్ప్రే రెడీ అయినట్లే.

**ఏమేం క్లీన్ చేయొచ్చొంటే:**

ఈ స్ప్రేతో ఫ్రిజ్, గ్యాస్ స్టౌ, మిక్సీ, కిచెన్‌లోని వస్తువులు, కిచెన్‌లోని గ్యాస్ కౌంటర్ టాప్, అన్ని వస్తువుల్ని శుభ్రంగా క్లీన్ చేయొచ్చు. ఈ స్ప్రేతో క్లీన్ చేయడం వల్ల మురికితో పాటు జిడ్డు కూడా పోతుంది. దీంతో క్లీన్ చేశాక నీటితో కూడా క్లీన్ చేయడం మంచిది.

# బెల్లీ ఫ్యాట్‌కు మెంతులతో చెక్



పెరుగుతున్న బరువును తగ్గించుకోవడానికి చాలా మంది చాలా రకాల చర్యలు తీసుకుంటుంటారు. కొంతమంది జిమ్‌లల్లో గంటల తరబడి చెమటలు చిందిస్తుంటే, మరి కొంతమంది తినే ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతూ డైటింగ్ చేస్తుంటారు. అయినప్పటికీ చాలామందిలో నిరాశే కనిపిస్తుంటుంది.

అయితే బరువు తగ్గేందుకు మన వంట గదిలోనే అనేక ఔషధాలు ఉన్నాయన్న సంగతి చాలా తక్కువ మందికి తెలుసు. అయితే అలాంటి ఔషధాల్లో మెంతులు ఒకటి. మెంతులు తినడం ద్వారా బరువు సులభంగా తగ్గవచ్చు. మెంతి గింజల్లో అనేక పోషక లక్షణాలు ఉన్నాయి. అవి సూపర్ ఫ్యాట్ బర్నర్‌గా పనిచేస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు.

మెంతి గింజల్లో చాలా ఔషధ గుణాలు ఉన్నాయి. ఇందులో ఫైబర్, ఐరన్, విటమిన్ ఎ, డి పుష్కలంగా ఉన్నాయి. మీరు మెంతి గింజలను క్రమంగా ఉపయోగిస్తే బరువు సులువుగా తగ్గుతుంది. మెంతుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ శక్తిని పెంచుతుంది. శరీరంలో ఉన్న కొవ్వును కరిగిస్తుంది. మెంతులు తినడం వల్ల డయాబెటిస్ రోగులకు చాలా ఉపయోగం కలుగుతుంది. షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతుంది.

**మెంతి నీటితో ఎన్నో ఉపయోగాలు:** బరువు తగ్గడానికి ఉదయం పరిగడుపున మెంతి నీటిని తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. రాత్రి వేళ నిద్రపోయే ముందు ఒక గ్లాసులో కొన్ని మెంతి గింజలు వేసి నాన బెట్టాలి. ఉదయాన్నే ఆ నీటిని తాగితే సరిపోతుంది. లేకపోతే మెంతులను నీటిలో మరిగించి తాగాలి. ఇలా చేస్తే శరీరంలోని కొవ్వు మొత్తం కరుగుతుంది. ఈ పానీయంలో జీరో కేలరీలే ఉంటాయి. దీంతోపాటు మెంతులు తింటే మలబద్ధకం సమస్య కూడా దూరమవుతుంది.

**మెంతి టీ:** తక్కువ కేలరీల టీ తాగాలనుకుంటే మెంతి టీ ఉత్తమం. ఈ టీ ప్రత్యేకత ఏమిటంటే బెల్లీ ఫ్యాట్ (బొడ్డు చుట్టూ కొవ్వు) ను తగ్గించే గుణాలు ఉన్నాయి. ఒక చెంచా మెంతులు, దాల్చిన చెక్క, కొద్దిగా అల్లం నీటిలో వేసి మరిగించి తాగాలి. ఇలా చేయడం వల్ల ఎక్కువగా ఫ్యాట్ బర్న్ అవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇలా ప్రతిరోజూ తాగితే బరువు కూడా తగ్గవచ్చు.

**హెర్బల్ టీ:** బరువు తగ్గడానికి మెంతుల్లో తేనె కూడా వాడవచ్చు. తేనె రోగనిరోధక శక్తిని పెంచేది. కావున మెంతులను నీటిలో మరిగించి తేనే కలిపి తాగవచ్చు. వాటికి కొంచెం నిమ్మరసం జోడిస్తే హెర్బల్ టీ లాగా అవుతుంది.

## జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధికి బాబు స్టిక్కరా? : అమర్నాథ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మార్కెటింగ్లో మంచి అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు ఎక్కడపడితే అక్కడ తన మార్కెటింగ్ స్కిల్స్ ని వాడుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంటారని, శ్రీ సిటీలో జరిగిన కార్యక్రమాలను చూస్తే బ్రాండ్ ఇమేజ్ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పడుతున్న తపన, ఆయన పెర్ఫార్మన్స్ అర్థమవుతుందని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఏ ప్రభుత్వమైనా అధికారంలోకి వచ్చాక ఆ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు కనీసం ఏడాది నుంచి రెండేళ్ల సమయం పడుతుంది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలలలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీ సిటీలో సోమవారం పలు పరిశ్రమలను ప్రారంభించి అదంతా తనఖ్యాతిగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 16 పరిశ్రమలను ప్రారంభించామని చంద్రబాబు ఏ విధంగా చెప్పుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో శ్రీసిటీలో పెద్ద ఎత్తున పరిశ్రమల ఏర్పాటుకు భూములను కేటాయించడమే కాకుండా, మౌలిక సదుపాయాలు కల్పించామని, విదేశీ పెట్టుబడులను రాబట్టేందుకు ఆయా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిందని అమర్నాథ్ వెల్లడించారు. చంద్రబాబు శ్రీసిటీలో ఈరోజు ప్రారంభించిన ఏ ఒక్క పరిశ్రమ కూడా ఆయన హయాంలో వచ్చింది కాదు.. అని అమర్నాథ్ స్పష్టం చేశారు. పెట్టుబడులు మేం తెస్తే దానికి చంద్రబాబు నాయుడు తన బ్రాండ్ వేసుకుంటున్నారని, పరిశ్రమలను మేము ఏర్పాటు చేస్తే దానికి తన స్టిక్కర్ అంటించుకుంటున్నాడని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. భోగాపురం ఎయిర్పోర్ట్, మూలపేట పోర్టు, బందరు పోర్టు, రామాయపట్నం పోర్టు అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చొరవతోనే ఏర్పాటు అయ్యాయని అమర్నాథ్ వివరించారు. ఆంధ్రప్రదేశ్ను ఎయిర్ కండిషనర్ మ్యానుఫ్యాక్చర్ హబ్గా తయారు చేసేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రణాళికలు అప్పట్లోనే సిద్ధం చేశారని ఆయన చెప్పారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిట్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెద్ద ఎత్తున ఎం ఓ యు లు కుదుర్చుకుందని అవన్నీ ఇప్పుడు కార్యరూపం దాల్చుతున్నాయని, ఈ ప్రతిభ జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుంది అమర్నాథ్ అన్నారు.

2014-19 సంవత్సరాల మధ్య ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు చిన్న తరహా పరిశ్రమలకు ఇన్సెంటివ్లు ఇవ్వలేక చంద్రబాబు ప్రభుత్వం చేతులెత్తేసిందని, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని మంజూరు చేశారని అమర్నాథ్ తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోవిడ్ ను సైతం ఎదుర్కొని పరిశ్రమలను ఆదుకున్నారని, ఇవన్నీ పక్కనపెట్టి రాష్ట్రాన్ని పారిశ్రామికంగా తామే అభివృద్ధి చేశామంటూ చంద్రబాబు జబ్బలు చరుచుకోవడం విడ్డూరంగా ఉందని అమర్నాథ్ అన్నారు.

చంద్రబాబు అధికారంలోకి వచ్చి మూడు నెలలు అయిందని, రాష్ట్ర అభివృద్ధిపై ఆయన దృష్టి పెట్టకుండా, జగన్మోహన్ రెడ్డి పై విమర్శలు చేయడానికి సమయాన్ని కేటాయిస్తున్నారని అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా అమర్ రాజా బ్యాటరీస్ రాష్ట్ర నుంచి తరలిపోవడం అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు అమర్నాథ్ సమాధానం చెబుతూ కంపెనీ విస్తరణ కోసం మాత్రమే వారు బయటకు వెళ్లారని చెప్పారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అన్ని విధాల చేయూతను అందించామని అమర్నాథ్ బదులిచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎల్లో మీడియా చేసిన తప్పుడు ప్రచారాలు విశాఖ నగరాభివృద్ధిని ఎంతగానో దెబ్బతీసే యని అమర్నాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విశాఖ సమగ్ర అభివృద్ధికి మీడియా పని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**కోటఉరట్ల ఘటనపై అమర్నాథ్ దిగ్భ్రాంతి**

పారికరావుపేట నియోజకవర్గంలోని కైలాసపట్నం అనాధ శరణాలయంలో ఫుడ్ పాయిజన్ జరిగి నలుగురు చిన్నారులు చనిపోయిన ఘటనపై మాజీ మంత్రి అమర్నాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. అనవసర విషయాలపై ప్రభుత్వ పెద్దలు దృష్టి పెట్టకుండా, ఇటువంటి సున్నితమైన అంశాలపై అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

## క్యాన్సర్ పేషెంట్ కు మందులు సహాయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జికె ఫౌండేషన్ మరియు జనసేన సంయుక్తంగా 38వ వార్డు వాస్తవ్యులు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న శాంత కుమార్ కులుంబానికి నెలకు సరిపడు మందులను 38వ వార్డు కార్పొరేటర్ గోడి నరసింహాచారి, విశాఖ దక్షిణ నియోజికవర్గ నాయకులు గోపికృష్ణ చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 38వ వార్డు జనసేన అధ్యక్షులు అరుణ్ కుమార్ , 33వ వార్డు జనసేన అధ్యక్షులు ఆకుల రాజు , ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## విశాఖలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ పట్నం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్జి పర్తి శ్రీనివాసరావు అధ్యక్ష తన స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపరాణి కిల్లి రామమోహనరావు, బీచ్ రోడ్ లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి నేషనల్ సేవాదళ్ సెక్రటరీ బమ్మిడి గంగాధర్ ఎపిసిసి జనరల్ సెక్రటరీ గుతుల శ్రీనివాసరావు గారు విశాఖ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కె.వి. సూర్యనారాయణ , సోదాదాసు సుధాకర్ ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ కస్తూరి వెంకటరావు, జమ్మలమడుగు నియోజకవర్గ పరిశీలకుడు పాసర్ల ప్రసాద్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షు డు భాష, వెంకటేష్, త్రినాధరావు,28 వార్డ్ అధ్యక్షులు గుర్రం కనకరాజు, యూత్ కాంగ్రెస్ సతీష్, శివ, వల్లయ్య, తదితర పెద్దలూ నాయకులు పాల్గొన్నారు.

### అస్వస్థతకు గురైన పిల్లలకు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్యం

బాధితులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నం అనాథాశ్రమంలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన చిన్నారులకు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందుతోందని, వైద్యులు అన్ని రకాలుగా పర్యవేక్షిస్తున్నారని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. మధ్యాహ్నం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చిన్నారులను జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి తో కలిసి పరామర్శించారు. చిన్నారులతో, వారి తల్లిదండ్రులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రస్తుతం వైద్య నిపుణుల పర్యవేక్షణలో మెరుగైన వైద్యం అందుతోందని పేర్కొన్నారు. అందరి పరిస్థితి బాగానే ఉందని భయపడాల్సిన పని లేదని అన్నారు.

### ఫుడ్ పాయిజన్ దుర్ఘటనపై నివేదిక అందించండి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో కోటవురట్ల మండలం కైలాసపట్నంకి చెందిన ఆశ్రమంలో ఫుడ్ పాయిజన్ తో మృతి చెందిన వారి వివరాలు, ఎప్పుడు జరిగింది,ఈ ఆశ్రమానికి ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా,దీనికి గల కారణాలు పై అనకాపల్లి జిల్లా ఉన్నతాధికారులు నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేసినట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం చెప్పారు.

విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మరణించిన చిన్నారుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపున్నామని అన్నారు. మరణించిన చిన్నారుల వివరాలు,మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్ కి తరలించిన వారి వివరాలుపై నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి సూపరింటెడెంట్ డాక్టర్ నీలవేణి,అనకాపల్లి జిల్లా వైద్య అడిషనల్ వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జ్యోతి తో మాట్లాడినట్టు తెలిపారు,చిన్నారులకు మెరుగైన వైద్యం అందేలా యుద్ధ ప్రాతిపదిక చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్టు సీతారాం తెలిపారు.

## అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, నిర్ణీత కాలవ్యవధిలో అర్జీలు పునరావృతం కాకుండా పరిష్కారం చూపాలని సూచించారు.

"ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ, వారి అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి తక్షణమే పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కు అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 143 విజ్ఞప్తులు అందాయి.

నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 143 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయానికి సంబంధించి 24 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 5, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 5, మండల రెవెన్యూ అధికారి నక్కపల్లి కార్యాలయానికి సంబంధించి 10, మండల రెవెన్యూ అధికారి పరవాడ కు 6 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 93 వినతులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామామణి, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ రికవరీ మేళా"కార్యక్రమంలో బాధితులకు 284 మొబైల్ ఫోన్లు అందజేత



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ మిస్సింగ్ పోర్టల్ సీఈఐఆర్ (https://www.ceir.gov.in/) లో మీ యొక్క పోయిన మొబైల్ ఫోన్ వివరాలు అందించవచ్చు అన్నారు. ఆపై వెంటనే ఐటీ కోర్ బృందం ట్రేస్ చేస్తూ బాధితులకు మొబైల్స్ అందజేసేందుకు కృషి చేస్తుందన్నారు. అలాగే మొబైల్ ఫోన్ పోతే లిజిల్లా పోలీసు వాట్సాప్ నెంబర్:95052 00100కు Hi అనిటైప్చేయడంద్వారా (akpmobiletracker.in ) లింక్ నొక్కడం ద్వారా పోయిన మొబైల్స్ ఫిర్యాదుల స్వీకరణకు ఎఫ్.ఐ.ఆర్ కట్టకుండా, పోలీసు స్టేషన్ కు వెళ్లకుండా సులభతరం చేసిన జిల్లా పోలీసులు, మొబైల్ వివరాలను తెలియజేస్తే బాధితులకు త్వరితగతిన అందజేసేందుకు కృషి చేస్తున్నాం.అనకాపల్లి జిల్లా పోలీసులు అతి తక్కువ సమయంలోనే 7 వ విడతలో భాగంగా వివిధ ఉమ్మడి జిల్లాలు అయిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు & పశ్చిమ గోదావరి, కృష్ణా, కడప నుండి రికవరీ చేసిన 284 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక ఐపిఎస్., గారి ఆదేశాల మేరకు ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, దిశా డీఎస్పీ ఎం.ఉపేంద్ర బాబులు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా మొబైల్స్ ట్రేస్ చేసిన ఐటి కోర్ సిబ్బందిని మరియు అనకాపల్లి పట్టణ సిబ్బందిని అభినందించిన డీఎస్పీలు.

ఈ సందర్భంగా డీఎస్పీలు మీడియాతో మాట్లాడుతూ 284 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మంచి సేవలందించేందుకు ఐటీ కోర్ టీమ్ మరియు సి.సి.ఎస్ హెచ్.సీలు కిరణ్, లక్ష్మీపతి మొబైల్ ట్రాకింగ్ పై బాగా పని చేస్తున్నారన్నారు. పోయిన మొబైల్ ఫోన్లను రికవరీ చేసేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నామన్నారు.మొబైల్ మిస్సింగ్ గురించి ప్రజలు పోలీసు స్టేషన్ లకు వెళ్ళడం పై అసౌకర్యంగా ఉందని ఫీడ్ బ్యాక్ రావడంతో సులభతరమైన పద్ధతిలో మొబైల్ ట్రాకింగ్ సర్వీస్ వెబ్ సైట్ ను ఏర్పాటు చేశామన్నారు. మొబైల్ మిస్సింగ్ కేసులలో త్వరితగతిన రికవరీ అవుతున్నందువలన ప్రజలు మొబైల్ మిస్సింగ్ పై ఫిర్యాదులు చేయుటకు ముందుకు వస్తున్నారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న, చోరి అయిన వాటి పరిష్కారం పై అనకాపల్లి జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. సెల్ ఫోన్లు రికవరీ చేసి ఇవ్వడం ఆనందంగా ఉందని, అనకాపల్లి జిల్లా పోలీసులకు సెల్ ఫోన్లు పొందిన వ్యక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, దిశా డీఎస్పీ ఎం.ఉపేంద్ర బాబు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, లక్ష్మణరావు, అప్పలనాయుడు మరియు ఐటీ కోర్ ఎస్సై రఘువర్మ మరియు ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కనకమాంబ అమ్మవారికి మేయర్ దంపతులు ప్రత్యేక పూజలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ కనకమాంబ అమ్మవారి ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు పేర్కొన్నారు. మంగళవారం మేయర్ దంపతులు పాత వెంకోజీ పాలెం హెచ్ బి కాలనీ వద్ద కొలువై ఉన్న శ్రీ కనకమాంబ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ దంపతులు మాట్లాడుతూ శ్రీ కనకమాంబ అమ్మవారి ఆశీస్సులు నగర ప్రజలపై ఉండి ఎల్లవేళలా కాపాడాలని, అలాగే విశాఖ నగర అభివృద్ధి జరిగేటట్లు అనుగ్రహించాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. శ్రీ శ్రీ రాధాకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ కనకమాంబ అమ్మవారి జాతరకు 108 కలశములతో జలాభిషేకం, పంచామృతం, సన్నాయి మేళం, సంస్కృతి కార్యక్రమాలకు అంగరంగ వైభవంగా జాతర నిర్వహించారని తెలిపారు.

ఈ జాతర మహోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ మొల్లి లక్ష్మి అప్పారావు, ఆలయ కమిటీ సభ్యులు ఓమ్మి అప్పారావు ఓమ్మి కోటి, పల్లా రాంబాబు, ఆలయ సేవకురాలు సత్యవతి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోట సీఐ గా జి. కోటేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం లా మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామం లా ఉన్న సర్కిల్ పోలీస్ స్టేషన్ లా సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జి. కోటేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వహించిన ఏల్. అప్పలనాయుడు ను విశాఖపట్నం రేంజ్ విఆర్ కు బదిలీ చేసారు. విశాఖపట్నం వి ఆర్ లా ఇప్పటి వరకు విధిల్లో ఉన్న జి. కోటేశ్వరరావు ను కొత్తకోట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గా అయన మాట్లాడుతూ నాటు సారా, గంజాయి, ట్రాఫిక్, పై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు.

## మూడు ఇళ్లల్లో చోరీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 96వ వార్డు పరిధి దొగ్గ వాని పాలెం సమీపంలో గల జనచైతన్య లేఔట్ లో ఉన్న మూడు ఇళ్లల్లో చోరీ జరిగిన సంఘటన చోటు చేసుకుంది. సమాచారం తెలుసుకున్న క్రైమ్ సీఐ శ్రీనివాసరావు సంఘటన స్థలం చేరుకొని బాధితులు తో మాట్లాడారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒక బ్యాంకు మేనేజర్ తాటి చెట్ల పాలెం లో తన బంధువులు ఇంటికి వెళ్లారు సోమవారం తిరిగి చూసేసరికి ఇల్లంతా చిందర వందర్ గా ఉంది. సుమారు పది తులాల వరకు బంగారం పోయి ఉంటదని అంచనా వేశారు ఈ ప్రాంతంలోని మరొక చోట పదివేల రూపాయలు నగదు, వెండి,ఇంకొక ఇంట్లో వెండి సామాన్లు పోయినట్లు గుర్తించాము పూర్తిగా ఎంత పోయింది అనేది తెలియవలసి ఉంది ప్రతి ఒక్కరు కూడా తన బంధువుల ఇంటికి వెళ్లినా ఎక్కడికి వెళ్ళినా పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని అలాగే ప్రతి ఇంట్లోనూ అపార్ట్మెంట్లను వీలైనంతవరకు సిసి పుటేజ్ ఏర్పాటు చేయాలని సూచించారు ఈ విషయం పై కేసు త్వరగానే దర్యాప్తు చేస్తామని అన్నారు.



## అక్రమ కేసులు, అరెస్టులు తప్ప జగన్ చేసిందేమీ లేదు: కొల్లు రవీంద్ర



మాజీ ముఖ్యమంత్రి జగన్ పై మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు గుప్పించారు. అక్రమ కేసులు పెట్టడం, అక్రమంగా అరెస్టులు చేయడం తప్ప ఐదేళ్ల పాలనలో జగన్ చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో జీవో 217 రద్దు అభినందన సభ ఈరోజు ఏలేశ్వరంలో జరిగింది. ఈ సభకు కొల్లు రవీంద్ర కూడా హాజరయ్యారు.

ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ... మత్స్యకారుల జీవితాలను ప్రమాదంలోకి నెట్టేసేలా జీవో 217 తీసుకొచ్చారని... మత్స్యకారులకు ఉన్న హక్కులను ప్రైవేటు పరం చేసేందుకు యత్నించారని విమర్శించారు. ఈ జీవోను రద్దు చేయడం ద్వారా మత్స్యకారుల హక్కులను కాపాడామని చెప్పారు. త్వరలోనే మత్స్యకార సొసైటీల బలోపేతానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## జగన్ కు ఇదే నా ఛాలెంజ్: బుద్దా వెంకన్న



వైసీపీ హయాంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో అవినీతి జరిగిందని టీడీపీ నేత బుద్దా వెంకన్న విమర్శించారు. అప్పుడు తప్పులు చేశారని, ఇప్పుడు ఆ తప్పులు బయటకు వస్తాయనే భయంతో ఫైళ్లను తగులబెడుతున్నారని అన్నారు. వైసీపీ హయాంలో ఉన్న వారంతా దండుపాళ్యం బ్యాచ్ అని ఎద్దేవా చేశారు.

జగన్ కు తాను ఛాలెంజ్ చేస్తున్నానని... ఒక్క శాఖలోనైనా అవినీతి జరగలేదని ఆయన చెప్పగలరా? అని సవాల్ విసురుతున్నానని చెప్పారు. వైసీపీ హయాంలో అడ్డగోలుగా నియామకాలు జరిగాయని, ఇష్టం వచ్చినట్టు కాంట్రాక్టులను కట్టబెట్టారని అన్నారు. వైసీపీ నేతలు, కొందరు అధికారులు కలిసి రాష్ట్రాన్ని ఇష్టం వచ్చినట్టు దోచుకున్నారని దుయ్యబట్టారు. జగన్ పాలనలో రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు కూడా తరలిపోయాయని, జగన్ కు భయపడి ఒక్క పెట్టుబడిదారుడు కూడా ఏపీకి రాలేదని అన్నారు.

## ఆగస్టు 27న జోన్-1 (భీమిలి) లో బహిరంగ వేలం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జోన్ -1 (భీమిలి) లో ఖాళీగా ఉన్న దుకాణాలకు, రోడ్డు మార్జిన్, మార్కెట్లకు తేదీ 27.08.2024 ఉదయం 11.00 గంటలకు జోన్-1 (భీమిలి) కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహించబడునని 1వ జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి పత్రికా ప్రకటన ద్వారా మంగళవారం తెలియజేశారు.

వార్డ్ నెంబర్ 3 భీమిలి రోడ్డు జి ०1 దుకాణం, పెద్ద బజార్ మీసేవ మేడ పైన గల దుకాణంలో 3 సంవత్సరాల కాల పరిమితికి, భీమునిపట్నం రోడ్డు మార్జిన్, లాల్ బహదూర్ శాస్త్రి మార్కెట్, కలిగొట్ల సూర్యనారాయణ నాయుడు మార్కెట్ నందు ఆశీల్లకు ఇచ్చిన తేదీ నుండి 31-03-2025 వరకు గుత్తకు ఇచ్చేందుకు బహిరంగ వేలం నిర్వహించబడునని తెలిపారు.

ఆసక్తిగల వ్యక్తులు గాని, సంస్థలు గాని ఈ బహిరంగ వేలం లో పాల్గొనవలసినదిగా కోరడమైనదని తెలిపారు. పూర్తి వివరాలకు జోన్-1, భీమిలి కార్యాలయ పని దినాలలో సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలిపారు.

## రాజస్థాన్‌లో మూడేళ్ల చిన్నారిని అపహరించి యువకుడి అత్యాచారం

కోల్‌కతా వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటన దేశాన్ని కుదిపేస్తోంది. రాజకీయంగానూ ఇది తీవ్ర దుమారం రేపుతోంది. నిందితుడిని బహిరంగంగా ఉరి తీయాలన్న డిమాండ్లు కూడా వెల్లువెత్తుతున్నాయి. అయినప్పటికీ పరిస్థితుల్లో ఏమాత్రం మార్పు కనిపించడం లేదని, నిందితులు ఎలాంటి భీతి లేకుండా నిర్భయంగా ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని మరో ఘటన రుజువు చేసింది.

రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో ఓ యువకుడు మూడేళ్ల చిన్నారిని కిడ్నాప్ చేసి ఆపై అత్యాచారానికి పాల్పడ్డాడు. నిందితుడు చిన్నారిని ఎత్తుకెళ్తున్న వీడియోను గుర్తించిన పోలీసులు దాని ఆధారంగా అతడి కోసం గాలిస్తున్నారు. ఆలయం బయట తల్లిదండ్రులతో కలిసి నిద్రిస్తున్న బాలికను నిందితుడు ఎత్తుకెళ్లాడు. ఉదయం 6.30 గంటల సమయంలో పొదల్లో ఉన్న బాలికను అటుగా వెళ్లిన ఓ మహిళ గుర్తించడంతో దారుణం వెలుగులోకి వచ్చింది. చిన్నారి పెదవులపై గాట్లు ఉండడం, శరీరంపై గాయాలు ఉండడంతో వెంటనే ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది.

వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాలికను ఆసుపత్రికి తరలించారు. చిన్నారి అత్యాచారానికి గురైనట్టు పరీక్షల్లో తేలింది. తెల్లవారుజామున 2 గంటల సమయంలో నిందితుడు బాలికను ఎత్తుకెళ్తుండడం సీసీటీవీలో రికార్డయిందని పోలీసులు తెలిపారు. దాని ఆధారంగా నిందితుడి కోసం గాలిస్తున్నట్టు చెప్పారు. బాధిత బాలిక తల్లిదండ్రులు మధ్యప్రదేశ్‌కు చెందినవారని, వలస వచ్చి జోధ్‌పూర్‌లోని ఓ మురికివాడలో ఉంటున్నట్టు తెలిపారు. తండ్రి చెత్త ఏరుకుని కుటుంబాన్ని పోషిస్తున్నాడని, బాలిక తల్లి మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నట్టు వివరించారు. వారికి ఐదేళ్ల కుమారుడు కూడా ఉన్నట్టు చెప్పారు.

# షరతులు లేని వేతన ఒప్పందం వెంటనే అమలు చేయాలి!

### బోనస్ బకాయిలను వెంటనే చెల్లించాలి!



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మేజర్ పోర్టుల్లో దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మె ను జయప్రదం చేయాలని పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాలు పిలుపు నిచ్చాయి.

01-01-2022 నుండి జరగాల్సిన కొత్త వేతన ఒప్పందం కోసం ఏర్పాటు చేసిన కమిటీ 8 సమావేశాలు జరిగినా, 32 నెలలు పూర్తయినా న్యాయబద్ధమైన ఒప్పందం ఇప్పటికీ జరగలేదు. దీనికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా మొండిగా అనేక అశాస్త్రీయమైన, అన్యాయమైన షరతులు పెట్టి ఒప్పందం జరగకుండా అటంక పడుతున్నది. కీలకమైన ఫిట్మెంట్ బెనిఫిట్స్, డి ఏ మెర్జింగ్ పే-స్కేల్స్, వేతన ఒప్పంద బకాయిల చెల్లింపు మొదలైన అంశంలపై సానుకూలంగా చర్చిలు లేవు. గత 3 సం॥ల బోనస్(పిఎల్ఆర్) చెల్లింపు, పెన్షనర్ల సమస్యలు మొ॥ ఇంకా అపరిష్కృతం గానే ఉన్నవి. తిరిగి 3వ సారి కేంద్రంలో అధికారంలోకొచ్చిన బిజెపి ప్రభుత్వం గతంలో మాదిరిగానే ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుంది. ప్రజలను మభ్యపెట్టి విభజన రాజకీయాలను మరింత తీవ్రతరం చేసి తన అనుంగు బడా కార్పొరేట్ మిత్రుల ప్రయోజనాలే పరమావధిగా రాజకీయ ఆర్థిక వ్యవస్థల్లో తన నిరంకుశ విధానాలను అమలు చేయుచున్నది. మేజర్ పోర్టుల ఆస్తులను అమ్మకానికి పెట్టి ల్యాండ్ లార్డ్ పోర్టులుగా మార్చడానికి మరింత దేశ, విదేశీ ప్రైవేట్ కంపెనీలను ఆకర్షించడానికి షిప్పింగ్ మినిస్ట్రీ మోడల్ కన్సెషన్ అగ్రిమెంటులో చాలా మార్పులు చేసింది. నేషనల్ ఎసెట్స్ మోనటైజేషన్ పైప్ లైన్ పథకం కింద మేజర్ పోర్టుల ఆస్తులను అమ్మకానికి పెడుతున్నది. అంతే కాకుండా అఖరికి పోర్టుల అభివృద్ధికి కృషి చేసిన కార్మికులకు, అధికారులకు, పెన్షనర్స్‌కు, ఆరోగ్య అవసరాలు తీరుస్తున్న పోర్టు హాస్పిటల్ సైతం పిపిపి క్రింద ప్రైవేట్‌కు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం దుర్మార్గం. సూపర్ స్పెషలిటీ వైద్యం అందించడానికి వైద్యం ఖర్చులు తగ్గించుకోడానికేనని నమ్మబలకుతున్నది. ఇది పూర్తిగా మోసపూరితం అయినది. హాస్పిటల్ ప్రైవేట్‌కి ఇస్తే మన ఆరోగ్యాలు ప్రైవేటు వారి దయాదక్షిణాలుపై ఆధారపడి వస్తుంది. పోర్టు సెక్టార్ను పూర్తిగా ప్రవేటు పెట్టుబడిదారులకు అప్పజెప్పడానికి కేంద్రం ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యహరిస్తుంది.

నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు అమలైన తరువాత బడా పెట్టుబడిదారులు-పాలకుల మధ్య "నీకిది-నాకది" అనే అనైతిక పొత్తు (చీవబం) కారణంగా దేశానికి వెన్నుముక/గుండెకాయ లాంటి ప్రభుత్వ రంగ సంస్థలు కారు చౌకగా పెట్టుబడిదారుల వశం అవుతున్నాయి. ఈ విధానాలను మనం ఐక్యంగా తిప్పి కొట్టకపోతే భవిష్యత్తులో మన మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది. అందువలన, మేజర్ పోర్టుల ఫెడరేషన్ల నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ పిలుపుమేరకు మన పోర్టులో కూడా ఆగస్ట్, 28నుండి నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలనే అన్ని యూనియన్ల సంయుక్తంగా పిలుపును నిచ్చారు. కనుక పోర్టు అండ్ కార్మికులందరూ ఒకే మాట-ఒకే బాటగా నిలబడి ఈ క్రింది డిమాండ్ల సాధనకై సమ్మె పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**డిమాండ్లు:** పోర్టు హాస్పిటల్స్‌ను పిపిపి పద్దతిలో అవుట్‌సోర్సింగ్ ఇచ్చే విధానాన్ని రద్దు చేయాలి.

ఎంట్రీలెవల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.

షరతులు లేని వేత ఒప్పందం వెంటనే చేయాలి.

3 స.రాల బ్యాలన్స్ బోనస్‌ల వెంటనే చెల్లించాలి.

నేషనల్ మోనటైజేషన్ పేరుతో పోర్టు ఆస్తులు అమ్మరాదు.

ఈ కార్యక్రమంలో యున్కెటెడ్ పోర్టు & డాక్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) గౌ.అధ్యక్షులు వి.ఎస్.పద్మనాభ రాజు, విశాఖ హర్బర్ & పోర్టు వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ (ఎఐటియుసి) బి.సి.హెచ్.మసేన్, విశాఖ పోర్టు ఎంప్లాయీస్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.మంగయ్యనాయుడు, జనతపోర్టు & & డాక్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఎఫ్‌టియుఐ), నేషనల్ పోర్టు ట్రస్టు ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ సెక్రటరీ జి.చందు, విడిఎల్‌బి & డాక్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జనరల్ సెక్రటరీ బి.లక్ష్మణరావు, సిఐటియు జనరల్ సెక్రటరీ కూన సత్యనారాయణ, వురుకూటి రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా వైద్యురాలి హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కోల్‌కతా యువ మహిళా డాక్టర్ పై జరిగిన అత్యాచార ఘటన పురస్కరించుకొని దేశవ్యాప్తంగా వైద్యులు జరుపుతున్న నిరసన కార్యక్రమాలకు మద్దతుగా మంగళవారం అనకాపల్లి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో న్యాయవాద సముదాయం ఎదురుగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా సీనియర్, జూనియర్ మరియు మహిళా న్యాయవాదులు పాల్గొని నల్ల బ్యాడ్జీలు ధరించి జరిగిన అమానుష ఘటనను నిరసిస్తూ నేరానికి పాల్పడింన నేరస్తులను తక్షణమే పోలీసులు మరియు సిబిఐ కూడా పట్టుకొని భారతీయ శిక్షాస్మృతి లో పొందుపరిచిన శిక్షల ప్రకారమునేరస్తులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షులు ఎం జె వి ఎస్ కుమార్ మాట్లాడుతూ దేశంలో మహిళ భద్రతకు ఎంతో ప్రాధాన్యత ఉన్న రాజ్యాంగంపై న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోయేలా బెంగాల్ ప్రభుత్వ పనితీరు ఉందని అందుకే రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఈ కేసును సిబిఐ కి అప్పగించిందని దాంతో నేరస్తులు భయపడి అదే రోజు అర్ధరాత్రి సుమారు 300 పైబడి గుండాలతో నేర స్థలామైన సెమినార్ హాల్ పూర్తిగా ధ్వంసం చేసి సాక్ష్యాలను తారుమారు చేసే ప్రయత్నం చేశారని దీనిని బట్టే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రముఖుల ప్రమేయం ఈ నేరస్తులకు ఎంతవరకు ఉందో ప్రజలు తెలుసుకుంటున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా కేసును ప్రత్యేక న్యాయం చేపట్టాలన్నారు. మహిళ ముఖ్యమంత్రిగా ఉన్నా రాష్ట్రం లో మహిళ యువ వైద్యురాలిపై ఇటువంటి అమానుష సంఘటన జరగటం సిగ్గుచేటని ఇప్పటికైనా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజకీయాలకు అతీతంగా ఈ హత్యాచార ఘటనలో పాల్గొన్న నేరస్తులను తక్షణమే పట్టుకొని ఈ నేర పరిశోధన సంస్థలకు సహకరించాలని అంతేకాకుండా ఈ నేర విచారణకు తక్షణమే ఒక ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్కోర్టును ఏర్పాటు చేసి కేసు విచారణ తగు సాక్షాలతో సహా త్వరితగతిని పూర్తి చేసి నేరస్తులు శిక్షలను తప్పించుకోకుండా పారదర్శక విచారణ జరిపించి కఠినంగా నేరస్తులను శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఉన్న అన్ని ప్రభుత్వాలు కూడా ఇటువంటి నేరాలు నిరోధించడానికి క్రిమినల్ చట్టాల్లో మరింత కఠినమైన శిక్షలను విచారణ పద్ధతులను పొందుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ జనరల్ కార్యదర్శి బి. ఎన్ దుర్గారావు, వైస్ ప్రెసిడెంట్ రోజా, జాయింట్ సెక్రెటరీ తులసి లేడీ రిప్రజెంటేటివ్ కుసుమ, సీనియర్ న్యాయవాదులు శ్రీ కెపివి రమణయ్య, మజ్జి శ్రీనివాస్, సుంకర శ్రీనివాస్, గేదెల నాగేశ్వరరావు, మహిళా న్యాయవాదులు మరియు యువ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 24న జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 24వ తేదీన ఒకటి నుంచి ఏడు వరకు గల స్థాయీ సంఘాల సమావేశాలను నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.పోలినాయుడు మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన ఈ సమావేశాలు జరుగుతాయని తెలిపారు. ఆగస్టు 24న ఉదయం ఉదయం 10.00 గం.లకు రెండు, ఐదవ స్థాయీ సంఘాల సమావేశాలు జరుగుతాయని అన్నారు. ఉదయం 11.00 గం.లకు నాలుగు, మూడువ స్థాయీ సంఘ సమావేశాలు జరుగనున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం 12.00 గం.లకు ఆరు, ఏడు మరియు 1వ స్థాయీ సంఘాల సమావేశాలు జరుగనున్న నేపథ్యంలో సభ్యులు, సంబంధిత జిల్లా అధికారులందరూ హాజరు కావలసిందిగా ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## మెగాస్టార్ జన్మదిన వేడుకలు పోస్టర్ ఆవిష్కరణ


ఈనెల 21వ తేదీ సాయంత్రం నుంచి సాగర తీరంలో అభిమానుల పండుగ

హాజరవుతున్న ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కంచర్ల అచ్యుతరావు ఉపకార ట్రస్ట్ చైర్మన్ మరియు చిరంజీవి యువత విశాఖ జిల్లా ఆధ్వరంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 21వ తేదీన సాయంత్రం నుంచి సాగర తీరంలో నిర్వహించే వేడుకల పోస్టర్ ను జనసేన పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. మంగళవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగు శక్తి అధ్యక్షుడు బీ.వీ.రామ్, జనసేన వైద్య విభాగం అధ్యక్షుడు బొడ్డేపల్లి రఘు, కార్పొరేటర్ కందుల నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి అంచలంచలుగా ఎదిగి అశేషమైన అభిమానులను సంపాదించుకున్నారన్నారు. ఈ నేపద్యంలోనే చిరంజీవి పుట్టిన రోజు ఒక వేడుకలా కొనసాగుతుందన్నారు. ఎస్.ఎల్లాజీ రావు, అధ్యక్షులు చిరంజీవి యువత విశాఖ జిల్లా మాట్లాడుతూ ఈ ఏడాది బీచ్ రోడ్డులో అత్యంత ఘనంగా వేడుక నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని.. ఈ వేడుకలకు ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, పంచకర్ల రమేష్, వెలగపూడి రామకృష్ణ బాబు, విష్ణుకుమార్ రాజు తో పాటు పెద్ద సంఖ్యలో వివిధ పార్టీల నాయకులు అభిమానులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నగర ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## భవిష్యత్ కార్యాచరణపై దిశా నిర్దేశనం చేసిన మాజీ ఎమ్మెల్యే జోగారావు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** స్థానిక మాజీ శాసనసభ్యులుఅలజంగి జోగారావు సారథ్యంలో మంగళవారం నాడు క్యాంప్ కార్యాలయంలో అందుబాటు లో గల పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులతో కలిసి పార్టీ భవిష్యత్ కార్యాచరణ పై సమావేశమై వారితో చర్చించడం జరిగింది. అన్ని గ్రామాలలో పార్టీ పటిష్ఠత కొరకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించి భవిష్యత్లో పార్టీ పూర్వ స్థితికి చేరుకోవడం కొరకు భవిష్యత్ ప్రణాళికలను రూపొందించి క్షేత్ర స్థాయిలో అమలుచేయడం జరుగుతుంది అని అలానే పార్టీ కార్యకర్తలు అందరికీ పార్టీ అండగా నిలుస్తుంది అని మాజీ ఎంఎల్ఏ జోగారావు తెలుపుతూ దిశా నిర్దేశనం చేయడం జరిగింది.అలానే పార్టీ భవిష్యత్ కార్యక్రమాలలో భాగంగా వచ్చే నెల 2వ తేదీన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ సిఎం వైయస్ జగన్మోహన్రెడ్డి పితృ వర్యులు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి గారి 15వ వర్ధంతిని పురస్కరించుకుని నియోజకవర్గ కేంద్రంలో పెద్ద యెత్తున పార్టీ శ్రేణులతో కలిసి నివాళులు అర్పించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని కావున ఈ కార్యక్రమంలో ప్రతీ గ్రామం, వార్డుల నుంచి పెద్ద సంఖ్యలో వైసిపి శ్రేణులు, వైయస్ఆర్ అభిమానులు పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులకు ఈ కార్యక్రమం ద్వారా పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో మూడు మండలాల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, బొంగు చిట్టి రాజు, పాలవలస మురళీకృష్ణ, ఎంపీపీలు గుడివాడ నాగమణి, మజ్జి శోభారాణి శేఖర్, బలగ శ్రీరాములు నాయుడు, వైస్ ఎంపీపీలు వెలిది సాయిరాం, సిద్ధ జగన్నాధం, ఎక్స్ సీడిసి చైర్మన్ ఎన్ రామకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు, మూడు మండలాల సర్పంచ్లు, ఎంపిటీసీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్ర -2025 కు దరఖాస్తు చేసుకోండి

దరఖాస్తులన్నీ ఆన్లైన్ లోనే స్వీకరణ

సెప్టెంబర్ 9వ తేదీ వరకు గడువు

**విజయనగరం:** హజ్ యాత్ర కోసం హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్-2025 కు ఆన్‌లైన్ దరఖాస్తు నమోదును ఈనెల 13వ తేదీ నుండి ప్రారంభించింది. హజ్ దరఖాస్తుల ఫారమ్‌లను పూరించడానికి చివరి తేదీ సెప్టెంబర్ 9వ తేదీ వరకు కేంద్ర హజ్ కమిటీ నిర్ణయించింది. హజ్ యాత్ర కోసం దరఖాస్తులు అన్నీ ఆన్‌లైన్ ద్వారా మాత్రమే స్వీకరించబడతాయి. రాష్ట్రానికి చెందిన హజ్ యాత్రికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని,నిర్ణీత గడువు ప్రకారం సమయానికి హజ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి. ప్రతి యాత్రికుడు తన మెషిన్ రీడబుల్ ఇండియన్ ఇంటర్నేషనల్ పాస్‌పోర్ట్ వ్యాలిడిటీ హజ్ దరఖాస్తు ముగింపు తేదీకి ముందే జారీ చేయబడి ఉండాలని, 15-01-2026 వరకు చెల్లుబాటు అయ్యేలా చూసుకోవాలి. వయస్సు వయో పరిమితి లేదని,అయితే శిశువుల ప్రయాణం ఉచితం కాదని,పూర్తి విమాన ఛార్జీలో 10% వసూలు చేయబడుతుంది. 2 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న దరఖాస్తుదారుకు వయోజన యాత్రికుడుగా ఛార్జీ విధించబడుతుంది. హజ్ కమిటీ ఆఫ్ ఇండియాద్వారా హజ్‌కు అర్హత జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే ఉంటుంది. మెహ్రమ్ లేకుండా కేటగిరీలో, 45 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు గల స్త్రీలు 4 లేదా అంతకంటే ఎక్కువ మంది మహిళల సమూహాలలో ప్రయాణించడానికి నిబంధనల ప్రకారం అనుమతించబడతారు. హజ్ 2025 కవర్ సైజులో కనీసం ఒకరు, గరిష్టంగా ఐదుగురు పెద్దలు,ఇద్దరు శిశువులు ఉండవచ్చును. హజ్-2025కు,ఎంపికైన హజ్ యాత్రికులు మెడికల్ స్క్రీనింగ్ మరియు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ సమర్పించాల్సి ఉంటుంది.చ అంతేకాకుండా, యాత్రికులు ఎంబార్కేషన్ పాయింట్‌కి ప్రాధాన్యతా క్రమంలో రెండు ప్రాధాన్యతలను ఇవ్వాలి మరియు యాత్రికుల బస వ్యవధి 40-45 రోజుల వరకు ఉండవచ్చును. హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్-2024 నుండి ప్రత్యేక 'హజ్ సువిధ' యాప్‌ను ప్రారంభించింది. దరఖాస్తుల పరిశీలనను, యాత్రకు సంబంధించి ఇతర వివరాలను తెలియజేయడం,యాత్రకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పన విషయాలు తెలియపరిచేందుకు సులభతరం చేయడం కోసం భారతీయ హజ్ కమిటీ చేపట్టిన చర్యలతో యాత్రికులకు ఎక్కువ సౌలభ్యం,సౌకర్యాన్ని అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సమాచార సాంకేతికతను ఉపయోగించే ఆన్లైన్ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దరఖాస్తుదారులుహజ్కమిటీ సైట్ www.hajcommittee.gov.in / www.apstatehajcommittee.com లో ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించడానికి మరియు O/o A.P. రాష్ట్ర హజ్ కమిటీ ద్వారా సహాయాన్ని, వ్యక్తిగతంగా లేదా టోల్ ఫ్రీ నెం.1800-4257873, 0866- 2471786 లేదా మెయిల్ ద్వారా: aphajcommittee@gmail.com. పొందవచ్చును.ఏపీ నుంచి హజ్ యాత్రకు వెళ్లాలనుకునే యాత్రికులు అందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మనవి.

## मोदी २३ को यूक्रेन जाएंगे



**नयी दिल्ली (विशाखा समाचार) :** प्रधानमंत्री मोदी इस महीने की 23 तारीख को युद्ध का मैदान बन चुके यूक्रेन का दौरा करेंगे. यूक्रेन और रूस के बीच युद्ध के बाद यह पहली बार है कि भारत के प्रधानमंत्री देश का दौरा करने जा रहे हैं. इस दौरे को एक और प्राथमिकता है। भारत और यूक्रेन के बीच द्विपक्षीय संबंध 30 साल पहले शुरू हुए थे, मोदी देश का दौरा करने वाले पहले भारतीय प्रधान मंत्री भी हैं। इससे पहले वह इस महीने की 21 और 22 तारीख को पोलैंड का दौरा करेंगे. इस यात्रा से एक और फायदा भी हुआ. 45 साल बाद भारत के प्रधानमंत्री पोलैंड के दौरे पर जा रहे हैं. प्रधानमंत्री मोदी पोलैंड से यूक्रेन की राजधानी कीव तक ट्रेन से यात्रा करेंगे. विदेश सचिव (पश्चिम) तन्मय लाल ने कहा कि प्रधानमंत्री यूक्रेन के राष्ट्रपति वलोडिमिर जेलेंस्की के निमंत्रण पर देश की यात्रा पर जा रहे हैं। उन्होंने कहा कि दोनों नेताओं के बीच हाल ही में बातचीत हुई थी और यह दौरा उसी की अगली कड़ी के तौर पर किया जा रहा है. देश का दौरा करने वाले पहले भारतीय प्रधान मंत्री उससे पहले दो दिनों के लिए पोलैंड में थे। वहां से ट्रेन से कीव की यात्रा करेंगे।

# आंदोलन खत्म करने के मूड में नहीं



**विशाखापट्टनम (विशाखा समाचार) :** चंडीगढ़ ( विशाखा समाचार )रू 2020 से चल रहे किसानों के आंदोलन में अब एक नया मोड़ आ गया है। अमृतसर से हजारों किसान शंभू बॉर्डर के लिए रवाना। शंभू बॉर्डर पर प्रदर्शनकारी किसानों की एकजुटता में कोई कमी नहीं आई है. 31 अगस्त को इस मोर्चे को 200 दिन पूरे हो जाएंगे और किसान अपनी मांगें पूरी होने तक प्रदर्शन करते रहेंगे।

अमृतसर रेलवे स्टेशन पर आज हजारों किसान हाथों में झंडे लेकर शंभू बॉर्डर के लिए रवाना हो गए हैं. ये किसान विभिन्न गाड़ियों और तरीकों से प्रदर्शनी स्थल पर पहुंच रहे हैं. किसान मजदूर संघर्ष कमेटी के नेता सरवन सिंह पंधेर ने बताया कि यह जत्था देर शाम तक रवाना होता रहेगा। अगर सरकार रास्ता दे तो किसान दिल्ली के लिए भी रवाना हो सकते हैं, लेकिन अभी वे शंभू बॉर्डर पर ही रुकेंगे.

यह आंदोलन 13 फरवरी से चल रहा है, जिसकी मुख्य मांग न्यूनतम समर्थन मूल्य (एमएसपी) के लिए कानून की गारंटी है। किसान नेताओं का आरोप है कि सरकार एमएसपी की गारंटी देने में नाकाम रही है।

किसान नेताओं ने यह भी कहा कि आजादी के बाद से 77 वर्षों में विभिन्न सरकारों ने किसानों और मजदूरों के मुद्दों को हल करने में गंभीरता नहीं दिखाई है. जहां पिछले 8 सालों में कॉरपोरेट घरानों का 14.56 लाख करोड़ का कर्ज माफ किया गया है, वहीं सरकार का कहना है कि किसानों और मजदूरों की कर्ज माफी के लिए बजट की कमी है।

## जगन के निशान की बर्बादी का सबूत है ए बस अड्डा



**विजयवाड़ा (विशाखा समाचार) :** पिछली तेलुगू देशम पार्टी सरकार ने भीड़भाड़ वाले इलाकों में बस अड्डे को आय स्रोत बनाने की कोशिश की थी। 2014 से 2019 के बीच तत्कालीन मुख्यमंत्री चंद्रबाबू नायडू ने विजयवाड़ा में पंडित नेहरू बस अड्डा को आदर्श बनाया। वह निजी भागीदारी से 2 मिनट सिनेमा घर बनाए गए हैं। सूचना आरक्षण काउंटर और प्लेटफार्म पर डिजिटल स्क्रीन स्थापित की गई है। इस बस अड्डे पर इंतजार कर रहे यात्रियों के लिए कुछ देर खेलने के लिए निशुल्क गेम जॉन भी बनाए गए। यह सही करो लोग बड़ी स्क्रीन पर क्रिकेट देखने में दिलचस्प रखते थे। आदर्श बन चुके बस अड्डे को जगन ने अपने 5 साल के शासन के दौरान बर्बाद स्थिति में पहुंचा दिया। सारी सुविधाएं नष्ट हो गई। एशिया में आदर्श बस स्टैंड का विकास दर्शकों पीछे चला गया।

## दुव्वाडा का सनसनीखेज फैसला..हाईकोर्ट में याचिका



**विशाखापट्टनम (विशाखा समाचार) :** वाईसीपी एमएलसी दुव्वाडा श्रीनिवास ने लिया सनसनीखेज फैसला.

उन्होंने अपनी पत्नी वाणी और ह्यंदावी के खिलाफ कार्रवाई की मांग करते हुए उच्च न्यायालय का दरवाजा खटखटाया।

शिकायत में दुव्वदा ने कहा कि न केवल उन पर हमला किया गया, बल्कि टेक्की स्थित उनके आवास में कई दिनों तक अशांति फैलाई गई।

उन्होंने अदालत का ध्यान इस ओर दिलाया कि पुलिस ने शिकायत पर ध्यान नहीं दिया. पुलिस ने बताया कि 41ए का नोटिस दिया गया है.. कोर्ट ने पूरी जानकारी के साथ काउंटर दाखिल करने का आदेश दिया. दूसरी ओर, दुव्वादा वाणी द्वारा दी गई शिकायत के आधार पर दुव्वादा के खिलाफ मामला दर्ज किया गया था कि उन पर और उनकी बेटी पर हमला किया गया था। दुव्वाडा ने कहा कि उनके खिलाफ दर्ज घरेलू हिंसा मामले में उन्हें 21 अगस्त को पेश होना था. उन्होंने कहा कि जिस दिन वाणी ने उनके खिलाफ शिकायत की थी, उसी दिन उन्होंने तलाक का नोटिस भेजा था. लेकिन वाणी ने कहा कि उन्हें ऐसा कोई नोटिस नहीं मिला है. वाणी का कहना है कि उन्हें कोई प्रॉपर्टी नहीं चाहिए. लेकिन दुव्वदा उसे छोड़कर किसी भी चीज के लिए तैयार है। उन्होंने साफ कर दिया है कि वह अपनी 30 करोड़ की संपत्ति में से 27 करोड़ रुपये बट्टे खाते में डालने को तैयार हैं

## आरआईएनएल में दो दिवसीय राष्ट्रीय हिंदी संगोष्ठी का उद्घाटन



**विशाखापट्टनम (विशाखा समाचार) :** नगर राजभाषा कार्यान्वयन समिति (उपक्रम – टीओएलआईसी), विशाखापट्टनम के तहत एचपीसीएल के सहयोग से विशाखापत्तनम इस्पात संयंत्र की कॉर्पोरेट इकाई आरआईएनएल में 'नवीनतम हिंदी संसदीय समिति प्रश्नावली और त्रैमासिक प्रगति रिपोर्ट' पर दो दिवसीय राष्ट्रीय हिंदी संगोष्ठी शुरू हुई। दो दिवसीय राष्ट्रीय हिन्दी संगोष्ठी का उद्घाटन डॉ. सुरेश चंद्र पांडे, निदेशक (कार्मिक), आरआईएनएल आज विशाखापट्टनम इस्पात संयंत्र के मानव संसाधन विकास केंद्र–नागार्जुन में उद्घाटन समारोह के मुख्य अतिथि डॉ. आरआईएनएल के निदेशक (कार्मिक) सुरेश चंद्र पांडे ने कहा कि आरआईएनएल हिंदी के प्रभावी कार्यान्वयन के समर्थन में हमेशा अग्रणी रहा है और स्थानीय टीओएलआईसी ने सदस्य कार्यालयों के सहयोग से कई पहल की हैं। इसके अलावा, डॉ. सुरेश चंद्र पांडे ने आरआईएनएल और टोलिक द्वारा संचालित उपयोगी कार्यक्रमों पर बात की और आरआईएनएल प्रबंधन द्वारा पूर्ण समर्थन का आश्वा. सन भी दिया। इस सेमिनार को आरआईएनएल और एचपीसीएल का भरपूर समर्थन मिला।

एचपीसीएल के जीएम (प्रोजेक्ट्स) श्री धर्मवीर ने विशेष अतिथि के रूप में भाग लिया और ऐसे उपयोगी कार्यक्रमों के आयोजन में आरआईएनएल के प्रयासों की सराहना की। इसके अलावा, उन्होंने कहा कि एचपीसीएल ऐसे आयोजनों में हमेशा सहयोग देगा। इस सेमिनार में टोलिक सदस्य कार्यालयों के प्रति. निधियों के साथ–साथ इस्पात मंत्रालय (एमओएस) के तहत सेल, एमओआईएल, केआईओसीएल, एमएसटीसी और अन्य सीपीएसयू, बैंकों, भारतीय मत्स्य सर्वेक्षण जैसे विभिन्न संगठनों के हिंदी अधिकारी भाग ले रहे हैं। डॉ. द्वारा गणमान्य व्यक्तियों का गर्मजोशी से स्वागत किया गया। ललन कुमार, जीएम (राजभाषा एवं आतिथ्य) आरआईएनएल। कार्यक्रम का संचालन आरआईएनएल की एजीएम (राजभाषा) डॉ. टी. झमावती ने किया एचपीसीएल के हिंदी नोडल अधिकारी श्री जेवीवीआर सुरेश ने धन्यवाद ज्ञापित किया।

## बंगाल हत्याकांड के वक्त पूर्व प्राचार्य पर कसता जा रहा है जाल

**कोलकाता (विशाखा समाचार) :** पश्चिम बंगाल में हत्या की घटना के वक्त आईजी कार मेडिकल कॉलेज के पूर्व प्राचार्य संदीप घोष पर शिकंजी कसता जा रहा है। हाल में कोलकाता पुलिस ने उनके खिलाफ भ्रष्टाचार का मामला दर्ज किया था। मीडिया सूचना से पता चला है कि अस्पताल में वित्तीय अनियमित. ताओं को लेकर जून में शिकायत दर्ज की गई थी! इसके बाद से पुलिस मामले की जांच कर रही है।

अगर ऐसा है तो पश्चिम बंगाल सरकार पहले से ही आरजी कार अस्पताल के वित्तीय मामले की जांच करने का आदेश दे चुकी है जहां यह घटना हुई थी इस घटना पर देश भर में हुए आंदोलन के बीच एक



अप्रत्याशित फैसला लिया गया। एक विशेष सीट का गठन पिया गया और आईजी प्रवीण कुमार को इसका मुख्य नियुक्त किया गया! पहली रिपोर्ट एक महीने के भीतर देनेको कहा है! इसी क्रम में ताजा घटना क्रम हुआ था।

## उत्तरांध्र फिल्म उद्योग के लिए एक आदर्श क्षेत्र है



**विशाखापट्टनम (विशाखा समाचार) :** नेशनल जर्नलिस्ट एसोसिएशन के सचिव गंटला श्रीनुबाबू ने कहा कि तेलुगु मूवी आर्टिस्ट एसोसिएशन (ज्ब्ड।) को फिल्म कलाकारों की समस्याओं को हल करने और उन्हें फिल्मों में अवसर पाने के लिए प्रोत्साहित करने के लिए काम करना चाहिए। ऐसा कहा जाता है कि उत्तरांध्र को चित्रा सीमा के लिए आदर्श क्षेत्र के रूप में जाना जाता है। गंटला श्रीनुबाबू ने विशाखापत्तनम के अक्कयापलेम और जगन्नाधपुरम में तेलुगु मूवी आर्टिस्ट एसोसिएशन उत्तरांध्र कार्यालय का उद्घाटन किया और मुख्य अतिथि के रूप में रिबन काटा। इसके बाद आयोजित कलाकारों की बैठक में उन्होंने यह बात कही। उन्होंने कहा कि तेलुगु फिल्म इंडस्ट्री को उसका पुराना गौरव मिलेगा. उत्तरांध्र जिले के कई कलाकार फिल्म इंडस्ट्री में ऊंचे पदों पर हैं। उन्होंने कहा कि उत्तरांध्र के जो कलाकार फिल्म उद्योग में आना चाहते हैं, उन्हें समर्थन देने के लिए स्थानीय फिल्म संघों की आवश्यकता है। वे इस ऑफिस को फिल्म इंडस्ट्री से जुड़े सभी टच के साथ डिजाइन करना चाहते हैं। इस अवसर पर गंटला श्रीनुबाबू ने एसोसिएशन के अध्यक्ष पी. वेंकट रेड्डी, सचिव डॉ. बेल्लम जया कुमार, राज्य उपाध्यक्ष एम. कृष्णकिशोर और अन्य प्रतिनिधियों को बधाई दी। इस कार्यक्रम में विजयवाड़ा के उपाध्यक्ष पांडुरंगा वाइटल, ओंगोल के उपाध्यक्ष सतीश, संयुक्त सचिव आर.एम.के.शर्मा, कार्यकारी सचिव रमेश यादव, वेंकट, विजयनगरम के जिला अध्यक्ष गड्डे वरप्रसाद, कानूनी सलाहकार मोदी राजेश्वर राव, ईश्वर चंद्रशेखर, रेस्ट पुलिस अधिकारी दुर्गाप्रसाद ने भाग लिया।

## श्री कनकमम्बा अम्मावरी मंदिर में मेयर जोड़े का विशेष पूजा



**विशाखापट्टनम (विशाखा समाचार) :** शहर के मेयर गोलागानी हरि वेंकट कुमारी युगल ने कहा कि वे चाहते हैं कि देवी श्री कनकंबा का आशीर्वाद शहर के लोगों पर बना रहे। मंगलवार को मेयर दंपत्ति ने ओल्ड वेंकोजी पालम एचबी कॉलोनी में श्री कनकमम्बा अम्मावरी जतरा महोत्सव के दौरान देवी की विशेष पूजा की।

इस मौके पर शहर के मेयर दंपत्ति ने कहा कि वे कामना करते हैं कि देवी श्री कनकंबा का आशीर्वाद शहर के लोगों पर बना रहे और वे हर समय उनकी रक्षा करें, साथ ही वे विशाखापत्तनम शहर के विकास को भी आशीर्वाद देना चाहते हैं। उन्होंने कहा कि श्री श्री राधाकृष्ण यादव संगम के तत्वावधान में आयोजित श्री कनकमम्बा अम्मावरी का मेला 108 कलश, जलाभिषेकम, पंचामृतम, सन्नई मेलम और सांस्कृतिक कार्यक्रमों के साथ आयोजित किया गया था।

इस मेला उत्सव में नगरसेवक मोली लक्ष्मी अप्पाराव, मंदिर समिति के सदस्य ओमी अप्पाराव ओमी कोटी, पल्ला रामबाबू, मंदिर सेवक सत्यवती, गांव के बुजुर्ग और अन्य लोगों ने भाग लिया।

## हरियाणा बीजेपी में बगावत के सुर -पूर्व डिप्टी पीएम के बेटे का ऐलान



**हरियाणा (विशाखा समाचार) :** हरियाणा में विधानसभा चुनाव से पहले बगावत शुरू हो गई है। पूर्व उप प्रधान मंत्री देवीलाल के बेटे और हरियाणा के बिजली मंत्री चौधरी रणजीत सिंह चौटाला का कहना है कि वह हर हाल में रानियां से चुनाव लड़ेंगे। आपको बता दें कि लोकसभा चुनाव में वह बीजेपी में शामिल हुए थे।

रणजीत चौटाला पहले कांग्रेस में हुआ करते थे, लेकिन 2019 का विधानसभा चुनाव उन्होंने सिरसा जिले की रानियां विधानसभा सीट से निर्दलीय के रूप में जीता और पांच साल तक भाजपा सरकार को समर्थन दिया। बदले में, भाजपा ने निर्दलीय विधायकों के कोटे से रणजीत चौटाला को हरियाणा सरकार में बिजली और जेल मंत्री बनाए रखा।

अब रणजीत चौटाला को लगता है कि भाजपा के रानियां से विधानसभा चुनाव लड़ने की संभावना नहीं है, इसलिए उन्होंने दबाव की राजनीति शुरू करते हुए पार्टी छोड़ने के संकेत दिए हैं।

जब रणजीत चौटाला हरियाणा में बिजली मंत्री थे तो उन्होंने कभी भी

## मानिकोंडा में अवैध विला का विध्वंस



**रंगारेड्डी (विशाखा समाचार) :** मानिकोंडा चित्र पुरी कॉलोनी में अवैध निर्माण के खिलाफ अधिकारियों ने कार्रवाई की है। अभय ग्रुप से निर्मित किए गए 7 विला को ध्वस्त कर दिया गया। 220 विला की अनुमति मिलने के बाद समिति द्वारा 7 अतिरिक्त विला का निर्माण पाया गया। पुलिस की निगरानी में अधिकारियों ने तोड़फोड़ की। समिति के सदस्यों और अधिकारियों के बीच बाहर छिड़ गई और स्थिति तनाव पूर्ण हो गई।

विशाखासमाचार हिंदी पृष्ठ में अपनी विज्ञापन, न्यायालय नोटिस, नाम सुधार, निविधा अनुसूचना, अनूदित कार्य, अन्य के लिए संपर्क करें - के.वी.शर्मा- 7075408286, राघवेंद्र मिश्रा - 8464006295.

## కోటవురట్ల ఫుడ్ పాయిజన్ ఘటనలో నిర్వాహకుడు అరెస్ట్ : జిల్లా ఎస్పీ దీపిక



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కోటవురట్ల మండలం కైలాస పట్నం ఫుడ్ పాయిజన్ ఘటనతో జిల్లాలో అనధికారికంగా నిర్వహిస్తున్న ప్రైవేటు హాస్టళ్లపై ప్ర తనిఖీలు నిర్వహించినట్టు అనకాపల్లి జిల్లా ఎస్పీ ఎం.దీపిక స్పష్టం చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, ఘటనలో పరిశుద్ధాత్మ అగ్నిశృతి ఆరాధన ట్రస్ట్ నిర్వాహకుడు కిరణ్ కుమార్ ఫుడ్ పాయిజన్ జరిగిన పిల్లలకు చికిత్స చేయించకుండా, వైద్యసిబ్బందికిగానీ, పోలీసులకుగానీ సమాచారమివ్వ కుండా నిర్లక్ష్యంగా వారి గ్రామాలకు పంపించేయడం వల్లే బాధితులకు సకాలంలో వైద్యం అందక చింతపల్లికి చెందిన ఇద్దరు పిల్లలు, కొయ్యూరుకు చెందిన ఒక బాలిక చనిపోయా రన్నారు. ఇంకా మరొకరి పరిస్థితి విషమంగాఉందని, 35 మంది పిల్లలకు వివిధ హాస్పిటల్స్ లో చికిత్స పొందుతున్నా రన్నారు. కొంతమందికి మెరుగైన వైద్య చికిత్స కోసం విశాఖ కేజీహెచ్ కు పంపించామన్నారు. అనుమతి లేకుండా హాస్టలు నిర్వహించడమే కాకుండా, శనివారం ఒక కార్యక్రమంలో మిగిలిపోయిన ఆహారపదార్థాలను పిల్లలకు పెట్టడం వల్లే ఫుడ్ పాయిజన్ జరిగిందన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పరిశుద్ధాత్మ అగ్నిశృతి ఆరాధన ట్రస్ట్ నిర్వాహకుడు కిరణ్ కుమార్ పై 304 పార్టు2, 105 బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. ఘటనపై విచారణ కొనసాగుతోందని, ఇందులో ఇంకా ఎవరెవరు భాగస్వాములుగా ఉన్నారో నిర్ధారించుకుని, వారిపైనా కేసులు నమోదుచేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ దీపిక వెల్లడించారు.

## చంద్రబాబును విమర్శించే స్థాయి అమర్నాథ్‌కు లేదు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కోడి గుడ్డు మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇప్పటికీ కూడా రాజకీయ పరిజ్ఞానం లేకుండా అజ్ఞానంతో అవగాహన లేకుండా ఇంకా జగన్ మెప్పుకోసం తపన పడటం తన మేనరిజంతో అవాకులు చవాకులు పేలడం చూస్తుంటే ప్రజలు నవ్వు కుంటున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు ఘాటుగా విమర్శించారు. 2014 -19 మధ్యలో కియా మోటార్స్ అనంతపూర్ లో ప్రారంభిస్తే మేమే తీసుకువచ్చామని, విజయవాడ కనకదుర్గ వారిధి మేమే సాధించి ప్రారంభోత్సవం చేసామని, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్, ఓరుగల్లు విమానా శ్రయం ఇవన్నీ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రారంభో త్సవాలకు శంకుస్థాపనకి నాటి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించి శంకుస్థాపన చేసిన వాటికి 2019 అధికారంలోకి వచ్చిన వెంటనే మేమే తెచ్చామని గుడివాడ అమర్నాథ్ చెప్పడం అతను అసమర్థతకు నిదర్శనమని వెంకటరావు అన్నారు. కోడుగుడ్డు మంత్రి పరిశ్రమల శాఖ మంత్రిగా



బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో ఏ ఒక్క పరిశ్రమ రాలేదని ఒకే ఒక పరిశ్రమ ఫార్మసీ కంపెనీలో వచ్చిందని ఇటీవల కేంద్ర మంత్రి పార్లమెంటులో ప్రకటించారని, అం తకుముందు అమర్నాథ్ అనేక సందర్భాల్లో ఐటీ కంపెనీలు తీసుకొచ్చామని, 5000 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, గోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ విశాఖ పట్నంలో 168 కోట్లు ప్రభుత్వ ధనం ఖర్చుపెట్టి ఏ ఒక్క కంపెనీని కూడా తీసుకు రాలేదని, 13 లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయని, 6 లక్షల మందికి ఉద్యోగాలు వస్తున్నా యని ప్రకటనలు చేసి నిరుద్యో గులను మోసం చేశారని విమర్శిం చారు, తిరుపతి శ్రీ సిటీలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే 8000 ఎకరాల భూమి కేటాయించి అనేక పరిశ్రమలు తీసుకువచ్చి వేల మంది ఉద్యోగ అవకాశాలు చంద్ర బాబు నాయుడు కల్పించారని, గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో పెట్టుబడులు పెడతామని పారిశ్రామికవేత్తలు వచ్చినప్పటికీ కమిషన్లు ఇవ్వాలని, 75% మందికి స్థానిక ఉద్యోగాలు ఇవ్వాలని వేధించి తరిమివేశారని, చెట్టు పేరు చెప్పుకొని కాయలు ఏరుకోవడానికి ప్రయత్నం చేశారని వెంకటరావు ఎద్దేవా చేశారు.

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విశాఖపట్నంలో ఎంఓయూ చేసుకున్న ఫ్రాంక్లిన్ టెంపుల్ టెన్ కంపెనీ, లులు గ్రూప్, ఆదానీ డేటా సెంటర్ వంటి వాటిని రాకుండా ఎంఓయు లు క్యాన్సల్ చేశారని వెంకటరావు తెలిపారు. అమర్ రాజా బ్యాటరీస్ రాష్ట్రంలో వేల మందికి చిత్తూరు జిల్లాలో ఉద్యోగ అవకాశాలు కల్పించిన కంపెనీని రాజకీయ కక్షలతో ఎక్స్టెన్షన్ కంపెనీ 20వేల కోట్లతో పెట్టుబడులు పెడతామని చెప్పినప్పటికీ సకల శాఖామంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి ఆనాడు మీ పెట్టుబడులు వద్దు మీ ఉద్యోగాలు వద్దని తెలంగాణకు తరిమేసారు. రాష్ట్ర అభివృద్ధిని జగన్ రెడ్డి కుంటుపరుస్తూ, వస్తామని చెప్పిన కంపెనీల్ని కూడా రాకుండా కియా మోటార్స్ అనుబంధ పరిశ్రమల్ని, జాకీ, ఇతర కంపెనీలు అనేక మంది పారిశ్రామికవేత్తలను వేధించి భయపెట్టి మానసిక శోభకు గురిచేసి నిరుద్యోగ యువతీ యువ కులతో యువతలతో ఆటలాడుకొని ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా మోసం చేశారని, అభివృద్ధి అంటే చంద్రబాబు నాయుడు సిబిఎన్ అంటే పరిశ్రమలకు బ్రాండ్ అంబా సిడర్ నేడు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల ప్రతినిధులు, రాయబారులు, పారిశ్రామికవేత్తలు వచ్చి ఆంధ్రాలో పెట్టుబడులు పెడతామని క్యూ కడుతున్నారని వెంకటరావు అన్నారు. ఐదు సంవత్సరాలలో వైసిపి పాలనలో అవినీతి అక్రమాలు దోపిడీలు అరాచక పాలనకు, భూ దందాలకు కేరాఫ్ అడ్రస్ కు కారణమైన అమర్నాథ్‌కు రాష్ట్రంలో అనకాపల్లి, గాజువాక ప్రజలు బుద్ధి చెప్పిన ప్పటికీ అత్యధిక ఓట్లతో ఓడించి నప్పటికీ అమర్నాథ్ లో మార్పు రాలేదని వెంకటరావు అన్నారు.

## వాస్తవమైన ప్రణాళికలను రూపొందించాలి



**విజయనగరం:** వ్యవసాయ శాఖ ఐదేళ్ల ప్రణాళికను వాస్తవంగా చేయగలిగే లక్ష్యాలతో రూపొందించాలని జె.సి సేతు మాధవన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత ఆంధ్ర 2047 లో భాగంగా విజన్ డాక్యుమెంట్ ను రూపొందించేటప్పుడు సాధ్యా సాధ్యాలను దృష్టి లో పెట్టుకోవాలని, రైతులకు ఉపయోగపడేలా ఉంటూ, జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. సాగు భూమి విస్తీర్ణం, పంటల దిగుబడిని పెంచాలని జేసీ తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పోర్టల్ నందు యాప్ లను వినియోగించే విధానం, జిల్లా స్థాయి పంట కోత ప్రయోగాలకు చెందిన యాప్ లు, పంట నష్టం అంచనా, పంటల బీమా , సమాచార హక్కు చట్టం, తదితర కార్యక్రమాల పై వ్యవసాయ అధికారులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి తారక రామారావు, సి.పి.ఓ బాలాజీ, ఉద్యాన శాఖాధికారి జమదగ్ని, ఎపిఎంఐపీ పిడి లక్ష్మి నారాయణ, ఏడి లు, మండల వ్యవసాయ అధికారులు, ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఫిషింగ్ హార్బర్ పర్యటన లో ఎమ్మెల్యే వంశీకృష్ణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఫిషింగ్ హార్బర్ సమస్యల పరిష్కారానికి పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేస్తామని, దానికి అవసరమైన నిధులు కేటాయిస్తామని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఉదయం ఆయన ఫిషింగ్ హార్బర్, చేపల మార్కెట్ లను సందర్శించారు. స్థానిక నాయకులు, బోటు యజమానులతో మాట్లాడారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి



తెలుసుకున్నారు. పారిశుధ్య సమస్య, కొత్త మార్కెట్ ఏర్పాటు , చేపల స్టోరేజ్ కు ఏర్పాటు మొదలైన సమస్యల గురించి చర్చించారు. దీనికి అవసరమైన నిధులు కేటాయిస్తామని, కేంద్ర ప్రభుత్వం సహకారంతో హార్బర్ ను పూర్తిగా ఆధునికరిస్తామని తెలిపారు. అంతకుముందు గంగమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

ఎమ్మెల్యేతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు. మత్సకార మహిళలు ఎమ్మెల్యే వంశీ గారికి హారతి పట్టి, జనసేన నినాదాలు చేశారు. కార్యక్రమంలో స్థానిక మత్స్యకార పెద్దలు, కూటమి శ్రేణులు, ఫిషరీస్ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక లక్ష్మీనారాయణ పూజ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు శ్రీ అష్టలక్ష్మి పీఠ వ్యవస్థాపక చార్యులు, గోదా చరణ మంజీర శ్రీ పీతాంబరం రఘునాథాచార్య స్వామి మంగళవారం ఆలయ మండపంలో సామూహిక లక్ష్మీనారాయణ పూజ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో. ప్రతిష్ఠ శత జయంతి ఉత్సవములచైర్మన్ కోరుకొండ బచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ఉప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 15న శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను ఉత్సవం

**విజయనగరం:** ఉత్తరాంధ్ర ప్రజల కల్పవల్లి, విజయనగరం ప్రజల ఆరాధ్య దేవత శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు ఈ ఏడాది సెప్టెంబర్ 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి డి.వి.వి.ప్రసాదరావు వెల్లడించారు. సెప్టెంబర్ 20న ఉదయం 8 గంటలకు చదురుగుడి వద్ద పందిరి రాట, మండల దీక్షతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయని, అదే రోజు ఉదయం 11 గంటలకు వనం గుడి వద్ద ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. అక్టోబర్ 30వ తేదీన వనం గుడి వద్ద ఉదయం 8 గంటలకు నిర్వహించే చండీ హెూమం, పూర్ణాహుతి, దీక్ష విరమణతో ఉత్సవాలు ముగియ నున్నాయని పేర్కొన్నారు.

తోలేళ్ల ఉత్సవం అక్టోబర్ 14వ తేదీ సోమవారం, ఉత్సవాల్లో ప్రధానఘట్టమైన సిరిమాను ఉత్సవం అక్టోబర్ 15వ తేదీ మంగళవారం జరుగుతాయని తెలిపారు. శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాల వివరాలను మంగళవారం ఆయన ఇక్కడ అన్నప్రసాద భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ పూజారి బంటుపల్లి వెంకటరావుతో కలసి మీడియాకు వివరించారు. అమ్మవారి అర్ధ మండల దీక్షలు అక్టోబర్ 10 నుంచి ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. అక్టోబర్ 22న పెద్ద చెరువులో తెప్పోత్సవం నిర్వహిస్తామని, 29న ఉయ్యాల కంబాల



ఉత్సవం నిర్వహిస్తామని చెప్పారు. అక్టోబర్ 27న కలశ జ్యోతి ఊరేగింపు వనం గుడి వద్ద నుండి జరుగుతుందని తెలిపారు.

పైడితల్లి అమ్మవారి సిరిమాను జాతర ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం 2019లోనే గుర్తించి ప్రకటించిందని, దీనిపై జి.ఓ. నెం. 108 జారీ చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరుగుతుందని, తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి కూడా పట్టు వస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు. అమ్మవారి జాతర ఉత్సవాల గురించి ఆలయ అనువంశిక ధర్మకర్త, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పూసపాటి అశోక్ గజపతి రాజు, స్థానిక శాసన సభ్యురాలు అదితి గజపతి రాజు, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్ అంబేద్కర్ లకు ఇప్పటికే తెలియజేశామని వెల్లడించారు. ప్రభుత్వం తరపున ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను చేయాలని కోరామని చెప్పారు.

అమ్మవారి జాతర ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయనున్నట్లు ఇ.ఓ. చెప్పారు. ఉత్సవాల నిర్వహణపై త్వరలోనే జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఒక సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించు కునేందుకు లక్షలాది భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని అందుకు తగ్గ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

ఆలయ పూజారి బంటుపల్లి వెంకటరావు మాట్లాడుతూ దసరా ముగిసిన వెంటనే వచ్చే మంగళ వరం అమ్మవారి సిరిమాను జాతర నిర్వహించడం సంప్రదాయం గా వస్తోందని ఆ ప్రకారమే ఈ ఏడాది జాతర తేదీలను నిర్ణయించామని చెప్పారు. జాతర మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారని భక్తులంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. తాను వరుసగా ఎనిమిదో ఏడాది సిరిమాను అధిరోహిస్తున్నట్టు చెప్పారు.

## ఆసుపత్రిని ఆకస్మికి తనిఖీ చేసిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం జిల్లా ఆసుపత్రిని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆకస్మికతనికి చేశారు వైద్యులు సిబ్బంది హాజరు పరిస్థితిని పరిశీలించారు ఆసుపత్రి మొత్తం పర్యటించి ఏ ఏ సమస్యలు ఉన్నాయో గుర్తించారు ఆసుపత్రికి వస్తున్న రోగులు వారికి అందుతున్న సేవలు వైద్యులు ఎంతమంది ఉన్నారు సిబ్బంది ఎంతమంది ఉన్నారు తదితర పరిస్థితులను పరిశీలించారు ఆసుపత్రిలో సానిటేషన్ పనిపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు నిత్యం రోగులు ఉండే ఆసుపత్రిలో పరిశుభ్రతకు అధిక ప్రాధన్యత ఇవ్వాలని సూచించారు. రక్తనిధి కేంద్రం సిటీ స్కాన్ ఎక్స్రే డయాలసిస్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసే ల్యాబ్ లను ఆయన పరిశీలించారు వాటి కాలపరిమితి రక్త సేకరణ తదితర అంశాలపై ఆరా తీశారు . ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రిలో సేవలు పరిస్థితిపై రాజీలేదని ప్రభుత్వపరంగా అన్ని విధాల ప్రోత్సాహం ఉంటుందని అలాగే రోగులకు సేవలు అందించడంలో వైద్యులు చిత్తశు ద్ధితో పనిచేయాలని ఆయన కోరారు జిల్లా ఆసుపత్రిగా మారినప్పటికీ అందుకు తగ్గ మౌలిక సౌకర్యాలు లేవని వాటిని సమకూర్చేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు .గత ప్రభుత్వం ఆసుపత్రి సేవలు విషయంలో అశ్రద్ధ చూపించిందని ఆ కారణంగా నేటికీ రోగులకు ఇబ్బందులు తప్పడం లేదని ఎమ్మెల్యే అన్నారు జిల్లాలోని పలు మండలాలకు జిల్లా ఆసుపత్రి ప్రధాన ఆధారమని ఇక్కడి నుంచి ఒక్క కేసు కూడా విశాఖ విజయనగరం అంటే ప్రాంతాలకు రిఫర్ కాకుండా అన్ని సౌకర్యాలు ఇక్కడే ఉండేలా ఏడాదిలో ఆసుపత్రిని సిద్ధం చేసేందుకు కృషి




చేస్తామన్నారు ఆధునికీకరణ పనులు నిలిచిపోవడంపై ఆయన ఆరా తీశారు. ఆసుపత్రికి అదనంగా మంజూరైన యాభై పడకల అదనపు భవాని నిర్మాణం పైన ఆయన ఆరా తీశారు అందరి సహకారంతో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అందుకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ వాగ్దేవి, వైద్యులు, సిబ్బంది, టిడిపి ,జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## మరిడిమాంబ అమ్మవారి పండగ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన కొణతాల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవర పాలెం శ్రీ మరిడిమాంబ ఉత్సవము ఈనెల 22న జరుగుతున్న సందర్భంగా అమ్మవారి ఉత్సవం వాల్ పోస్టర్ ను అనకా పల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మంగళవారం ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమం లో ఉత్సవ నిర్వాహ కులు బిఎస్ ఎంకే జోగినాయుడు. కర్రి సూరిబాబు. పీలా నాయుడు. కర్రి చందు.విల్లూరి హరి. కొణతల బాల మురళి .బొడ్డేడ అప్పలనాయుడు. పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.